
epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

నల్లగొండ

ఆదివారం 27 ఆగస్టు 2017



జై గణేశ

వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

(నల్లగొండ)

జిల్లా వ్యాప్తంగా శుక్రవారం వినాయక చవితి వేడుకలు ఘనంగా జరిగాయి. వాడవాడలా ప్రత్యేకంగా అలంకరించిన మండపాల్లో గణనాథుడు కొలువుదీరడంతో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పలుచోట్ల జరిగిన చవితి వేడుకల్లో కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న కలెక్టర్ గౌరవ్ ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి



నల్లగొండ విద్యానగర్‌లో ఏర్పాటుచేసిన 20 అడుగుల భారీ విగ్రహం



ఇక స్వచ్ఛ పక్వాడా



భావితరాల భవిష్యత్, పరిసరాల సమతుల్యతే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ భారత్‌ను ముందుకు తీసుకెళ్తోంది. సీజనల్ అంటువ్యాధుల బారిన ఎవరూ పడకుండా ఉండేందుకు స్వచ్ఛ పక్వాడా(పరిసరాల పరిశుభ్రత) పేరుతో ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. సెప్టెంబర్ 1 నుంచి 15వ తేదీ వరకు అన్ని పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ మేరకు విద్యాశాఖకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది.

పక్షం రోజుల పాటు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమం

విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ల భాగస్వామ్యం

కేంద్ర నిర్ణయం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం కార్యాచరణ

పరిసరాల పరిశుభ్రతే లక్ష్యం

8



విద్యార్థులకు సైబర్ పాఠాలు

నేరాలు అరికట్టడమే లక్ష్యం

7

- వచ్చే ఏడాది నుంచి 9, 10 తరగతులకు
- సైబర్ పీస్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం చర్చలు

జిల్లాలో.. డేరా బాబా పాగా..

జాతీయ రహదారిపై రూ.30కోట్లు విలువైన 55 ఎకరాల భూమి



(చిట్యాల)

దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన డేర సచ్చా సౌధ నీడలు తెలంగాణకూ విస్తరించాయి. పంజాబ్, హరియానాలో ఆధ్యాత్మిక గురువుగా పేరొందిన గుర్మీత్ రాంరహీం సింగ్ బాబా ఆస్తులు జిల్లాలోనూ వెలుగు చూశాయి. సీబీఐ కోర్టు దోషిగా నిర్ధారించిన వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు డేరా సచ్చా సౌధ అధినేత గుర్మీత్ హైదరాబాద్‌కు సమీపంలో 65వ నెంబర్ జాతీయరహదారిపై ఉన్న నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులో సుమారు 55 ఎకరాల భూమి కొనుగోలు చేశారు. కాగా, ఈ భూమి చుట్టూ ఎత్తయిన ప్రహరీ, రెండు గదుల ఇల్లు తప్పా ఇక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ భూమిలో భవిష్యత్తులో డేరా సచ్చాసౌధా కార్యకలాపాలు కొనసాగించేందుకు ఇక్కడ సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది.

7



జ్వరంతో బాధపడుతున్న తాటికొండ లక్ష్మమ్మ

మంచంపట్టిన ఖనాపూర్

ప్రబలిన చికున్‌గున్యా, విష జ్వరాలు

ఇంటింటికీ బాధితులు

అందని ప్రభుత్వ వైద్య సేవలు

3




నకిరేకల్‌లో బొగ్గు దందా

నాలుగు నెలలుగా కల్తీ చేసి సరఫరా

పోలీసుల దాడులు

ఆరు లారీలు, ఎక్స్‌కవేటర్ స్వాధీనం

3



ఉద్యోగులకు ఈ-లెర్నింగ్

కేంద్ర ప్రభుత్వ శిక్షణకు జిల్లా ఎంపిక

తొలి దశ 300 మందికి విజయవంతంగా...

6

బొగ్గు దందా..

● కల్తీచేస్తున్న దళారులు
●పలువురిపై కేసు నమోదు
●ఆరు లారీలు, ఎక్స్‌కవేటర్ స్వాధీనం



పోలీసులు స్వాధీనం చేసుకున్న బొగ్గు లారీలు, ఎక్స్‌కవేటర్

నకిరేకల్: సింగరేణి బొగ్గును కల్తీ చేస్తున్న దళారులను నకిరేకల్ పోలీసులు పట్టుకున్నారు. కల్తీ దందాపై కొందరు ఇచ్చిన సమాచారం మేరకు నకిరేకల్ సీఐ సుబ్బరామిరెడ్డి, ఎస్‌ఐ నర్సింహారావులు శుక్రవారం దాడులు చేసి ఆరు లారీలు, ఎక్స్‌కవేటర్‌ను స్వాధీనం చేసుకున్నారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. ఖమ్మం జిల్లా సింగరేణి నుంచి జీ వన్ గ్రేడ్ ఒరిజినల్ బొగ్గును హైదరాబాద్‌కు చెందిన గణేష్, రఘురాం, యాదయ్య అనే దళారులు లారీల డ్రైవర్లతో కుమ్మక్కై బొగ్గును నకిరేకల్ శివారులో డంపులు చేస్తున్నారు. ఒరిజినల్ లోడును నాసిరకం బొగ్గు చూరా పొడితో కలిపి మూడు లోడులుగా మార్చి ఒరిజినల్ లోడు ధరకు జాన్‌పహడ్ వద్ద ఉన్న దక్కన్ సిమెంట్‌కు, హైదరాబాద్‌కు చెందిన ధనుష్ ఎంటర్‌ప్రైజెస్‌తో పాటు పలు కంపెనీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. సింగరేణి బొగ్గును లోడ్‌చేసుకున్న తర్వాత కోదాడ మీదుగా దక్కన్ సిమెంట్స్‌కు వెళ్లాల్సిన లారీలు నకిరేకల్‌లో కల్తీ చేసి ఒరిజినల్ బిల్లులు సృష్టిస్తూ దక్కన్ సిమెంట్స్‌కు అధికంగా తరలిస్తున్నారు.

లారీ యజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు..

నకిరేకల్ శివారులో బొగ్గు కల్తీ చేస్తున్న ఆరు లారీలను స్వాధీనం చేసుకున్నామని, దక్కన్ సిమెంట్ క్వాలిటీ మేనేజర్ కేవీఎన్ నర్సింహారావు ఫిర్యాదు మేరకు లారీ యాజమాన్యం, లారీ డ్రైవర్లపై కేసు నమోదు చేశామని ఎస్‌ఐ నర్సింహారావు తెలిపారు. కల్తీ దందాపై సమగ్ర విచారణ చేసి దందాకు సంబంధం ఉన్న వారందరిపై కేసులు నమోదు చేస్తున్నామని పేర్కొన్నారు. లారీ డ్రైవర్లు, దందా దళారులు రఘురాం, గణేష్, యాదయ్యలు పరారీలో ఉన్నారని, త్వరలో అరెస్టు చేస్తామన్నారు. నాలుగు నెలలుగా ఇక్కడ నుంచి రోజుకు రెండు, మూడు లారీల కల్తీ బొగ్గు ఎగుమతి అయినట్లు ఎస్‌ఐ తెలిపారు.

బొగ్గు కల్తీ ఇలా..

సింగరేణి నుంచి వచ్చే జీవన్ గ్రేడ్ ఒరిజినల్ బొగ్గులోడును నకి రేకల్ శివారులో కల్తీ చేస్తున్నారు. రూ. 95వేల విలువైన 21 టన్నుల లారీ లోడును నకిరేకల్ శివారులో డంపు చేసి ఆ బొగ్గును 3 భాగాలుగా చేస్తారు. అందులో ఇతర ప్రాంతాల నుంచి తెస్తున్న రూ. 16వేల విలువైన నాసిరకం బొగ్గు చూరా పొడిని కలుపుతారు. దానిని మూడు లోడులుగా మార్చుతారు. మార్చిన ఒక్క లోడును రూ. 95 వేల చొప్పున దక్కన్ సిమెంట్స్ ఫ్యాక్టరీతో పాటు పలు కంపెనీలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. నాసిరకం లోడ్‌ల విషయంలో దక్కన్ సిమెంట్ కంపెనీ యాజమాన్యం పలుమార్లు సింగరేణి యాజమాన్యానికి ఫిర్యాదు చేసినా మా నుంచి ఒరిజినల్ బొగ్గునే ఎగుమతి చేస్తున్నట్లు తెలపారు. దీంతో దక్కన్ సిమెంట్ యాజమాన్యం నిఘా పెట్టడంతో కల్తీ దందా వెలుగులోకి వచ్చింది.

మంచం పట్టిన ఖానాపూర్

● అందని వైద్య సేవలు ● ఇబ్బందుల్లో ప్రజలు
● ప్రైవేట్ ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న రోగులు



వ్యాధితో మంచాన పడ్డ తాటికొండ ఎల్లమ్మ



నీటిపై వృద్ధి చెందుతున్న దోమలు

డిండి: ఖానాపూర్ గ్రామస్తులను చికెన్‌గున్యా, విషజ్వరాలు పట్టి పీడిస్తున్నాయి. వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించి ఇంటిల్లిపాదీ మంచం పట్టారు. గ్రామంలో పారిశుధ్యం లోపించింది. డ్రైనేజీ వ్యవస్థ అస్థవ్యస్థంగా తయారైంది. గ్రామం పక్కనే పాత బావులు, చెత్తా, చెదారం, పెంట కుప్పలు ఉండడంతో మురుగునీరు చేరుకుపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయి. వర్షపునీరు రహదారులపైనే నిల్వ ఉంటోంది. దీంతో గ్రామంలో ఏ ఇంట్లో చూసిన విష జ్వరాలు, కీళ్ళనొప్పులతో బాధపడుతూ కనిపిస్తున్నారు. దోమకాటుతో తీవ్రమైన జ్వరం, కీళ్ళ నొప్పులతో ఒక్కొక్కరుగా మంచాన పడుతున్నారు. గ్రామంలో 1800ల మంది జనాభా ఉండగా పది రోజులుగా విష జ్వరాలు పట్టి పీడిసున్నాయి. వ్యాధుల బారిన పడినవారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి వైద్య సేవలు అందడంలేదు. కొందరు స్థానిక ఆర్ఎంపీల వద్ద చికిత్స పొందుతుండగా మరికొందరు ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స కోసం పొందుతున్నారు. ఆర్థిక స్థోమ తలేని నిరుపేదలు ఏ వైద్యం చేయించుకునే స్థితిలేక ఇంటికే పరిమితమై అవస్థలు పడుతున్నారు.

ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి, గ్రామంలో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, ప్రభుత్వం నుంచి వైద్య సహాయం అందించాలని ప్రజలు కోరుతున్నారు.

వైద్యానికి రూ. 4 వేలు ఖర్చయింది



లోకామాచారి

జ్వరం, కీళ్ళనొప్పులతో తీవ్రంగా బాధపడుతున్నాం. ఏ ఇంట చూసిన అందరికీ ఇదే జబ్బు. ఒకరు కోలుకుంటే మరొకరు మంచాన పడుతున్నారు. పది రోజులుగా గ్రామస్తు లకు వైద్యం అందడంలేదు. చేసేదేమి లేక మహబూబ్ నగర్ జిల్లాలోని ఎస్‌వీఎస్ ఆసుపత్రిలో చికిత్స కోసం వెళ్లాను. రూ. 4 వేల వరకు ఖర్చు అయింది. అధికారులు స్పందించి, వైద్య సహాయం అందించాలి.

–లోకమాచారి, ఖానాపూర్

పది అడుగుల కొండ చిలువ పట్టివేత



పట్టుకున్న కొండచిలువతో ఉంగారాల శ్రీను

నాగార్జునసాగర్: సాగర్ హిల్‌కాలనీ బస్టాండ్ సమీపంలో ఓ ఇంట్లో శుక్రవారం సాయంత్రం పది అడుగుల పొడవైన కొండచిలువను స్థానికుడు ఉంగరాల శ్రీను పట్టుకున్నాడు. రెండు రోజులుగా సాగర్‌లో ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాలకు కొండ చిలువ ఓ ఇంట్లో చొరబడింది. శుక్రవారం సాయంత్రం ఆ ఇంట్లో గృహిణి వంటగదిలోకి వెళ్లగానే సింక్‌లో కొండచిలువ కనబడింది. దీంతో స్థానికులు, అటవీశాఖలో కాంట్రాక్టర్ ఉంగరాల శ్రీను కొండచిలువను పట్టుకుని అటవీశాఖ కార్యాయలం వెనుకవైపున అడవిలోకి వదిలేశాడు. సాగర్ ఇళ్లలోకి కొండచిలువలు రావడం ఈ నెలలో ఇది మూడోసారి.

గుర్తు తెలియని వాహనం ఢీ: వ్యక్తి మృతి


చింతపల్లి: మండలంలో శుక్రవారం అర్ధరాత్రిగుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్‌ఐ ఎం. నాగభూషన్‌రావు తెలిపిన వివరాల ప్రకారం గుర్తు తెలియని వ్యక్తి మండలంలోని వింజమూరు ఎక్స్‌రోడ్డు వద్ద నాలుగు రోజులుగా తిరుగుతున్నాడు. శుక్రవారం అర్ధరాత్రి వింజమూరు స్టేజి వద్ద రోడ్డు దాటుతుండగా హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్ వైపు వెళుతున్న వాహనం వ్యక్తిపై నుంచి వెళ్ళడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు పోలీసులకు సమాచారం అందించడంతో ఎస్‌ఐ సంఘటన స్థలానికి చేరుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తి తల భాగంపై వాహనం వెళ్ళడంతో తల పూర్తిగా నుజ్జునుజ్జు అయింది. మృతదేహాన్ని దేవరకొండ సివిల్ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం ఆసుపత్రిలోనే మృతదేహన్ని భద్రపరిచినట్లు ఎస్‌ఐ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి గోధుమ రంగు చారలు గల చొక్కా, నలుపు రంగు జీన్స్ ఫాయింట్ ధరించి ఉన్నాడని తెలిపారు. ఆచూకీ తెలిసినవారు చింతపల్లి పోలీస్‌స్టేషన్ నెంబర్ 08691-233833, ఎస్‌ఐ సెల్. 9440700077ను సంప్రదించాలని ఎస్‌ఐ కోరారు.


చారిత్రక వైభవం


మన దేశంలో అనేక ప్రాంతాల్లో జరిగిన తవ్వకాల్లో ఎన్నో వేల ఏళ్ల నాటి ఆధారాలు బయల్పడ్డాయి. జిల్లాలోని ఫణిగిరి, కొలనుపాక తదితర ప్రాంతాల్లో బౌద్ధులు, జైనుల కాలం నాటి ఆనవాళ్లు లభించాయి. తిప్పర్తి మండలంలో కూడా క్రీపూ. 2000నుంచి క్రీ.శ. 1, 2 శతాబ్దాలకు చెందిన అనేక చారిత్రక ఆధా రాలు ఉన్నాయి. బృహత్ శిలాయుగం, తొలి చారిత్రక యుగపు నాటి ఆనవాళ్లు లభించాయి. మండలంలోని పలు గ్రామాల్లో ఆదిమ మానవుల సమాధులు (రాకాసి గుళ్లు) గుర్తించారు. పురవాస్తు శాఖ అధికారులు గత కొంతకాలంగా చేస్తున్న పరిశోధనలు, తవ్వకాల్లో పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం, రామలింగాలగూడెంలో గ్రామాల్లో ఆదిమమానవుడు నివసించినట్లు ఆధారాలు లభించాయి. వేల ఏళ్ల కింద నిర్మించిన శివాలయాలు మండలంలోని మామిడాల, పజ్జూరు, రాజుపేట, రామలింగాలగూడెం గ్రామాల్లో ఇప్పటికే ఉన్నాయి. లభించిన ఆనవాళ్లతో ఆదిమమానవుల, తొలిచారిత్రక యుగపు మానవుల ఆహారపు అలవాట్లు, సంస్కృతి, అలంకరణ, ఉపయోగించిన వస్తువులు తదితర ఎన్నో విషయాలు తెలుస్తున్నాయి.

- తిప్పర్తి

పజ్జూరులో ఆదిమ మానవుని స్మారక శిల







రామలింగాలగూడెంలోని భక్త మార్కెండేయ స్వామి ఆలయం

తిప్పర్తి మండలంలో ఆదిమ మానవుల సమాధులు

పజ్జూరులో బయటపడిన తొలి చారిత్రక యుగపు ఆనవాళ్లు

మండలంలోని పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం గ్రామాల మధ్య పాటిమీద రైతులు వ్యవసాయ పనులు చేస్తుండగా, కొన్ని చారిత్రక ఆనవాళ్లు బయట పడటంతో సమాచారం తెలుసుకున్న పురవాస్తు శాఖ అధికారులు కేంద్ర పురవాస్తు శాఖ అనుమతితో గతేడాది ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలో 60 రోజుల పాటు తవ్వకాలు నిర్వహించారు. ఆ తవ్వకాల్లో క్రీ.శ.1,2,3 శతబ్దాల నాటి తెలంగాణతోపాటు దక్షణ భారతదేశాన్ని పాలించిన శాతవాహనకాలం నాటి అనేక ఆనవాళ్లు బయట పడ్డాయి. ఆనాటి ప్రజలు వాడిన కుండల నిర్మాణాలు, నాణేలు, అలంకరణ కోసం వాడిన మట్టి గాజులు, మట్టి పూసలు, టెర్రకోట మహిమలు, స్త్రీ ప్రతిమలు, తొక్కుడు బిల్లా, జాస్‌స్పాట్, సానరాళ్ళు, జంతువుల బొమ్మలు, దంతపు గాజులు, కొలతలకు ఉపయోగించే మినేచర్, భోజనానికి ఉపయోగించే పాత్రలు, డెకరేషన్ చేసిన మట్టి కుండలు, స్త్రీలు నొదుట తిలకం దిద్దుకునే కొనేరియం రాడ్స్, దారాన్ని చుట్టే స్పూల్, పొగతాగే హుక్కా,ఇటుకలతో నిర్మించిన కట్టడాలు బయటపడ్డాయి.

ఆదిమ మానవుల ఉనికి...

పజ్జూరు, ఎర్రగడ్డలగూడెం గ్రామాలతోపాటు మండలంలోని రాజుపేట, సర్వారం, తిప్పర్తి తదితర చాలా గ్రామాల్లో ఆదిమమానవుల సమాధులు (రాకాసి గుళ్లు) ఉన్నాయి. పజ్జూరులో బృహత్‌శిలాయుగం క్రీ.పూ.2000 సంవత్సరం నాటి ఆదిమమానవుడి స్మారకశిల(మెన్‌హీర్), ఎర్రగడ్డలగూడెంలో రాకాసి గుళ్లను పురావస్తు శాఖ అధికారులు గుర్తించారు. పెద్ద గా 235అడుగుల వృత్త పరిధి, 78అడుగుల వ్యాసా ర్ధం, 50పెద్ద గండ్రశిలలతో ఉమ్మడి రాష్ట్రంలోనే అతిపెద్దదిగా చరిత్రకారులు తెలియజేస్తున్నారు. ఈరాకాసి గుళ్ల సమీపంలోనే ఆదిమమానవుడు వాడిన రాత్రి గొడ్డళ్ళు, ఒడిశలు, పసర్లునూరె రోళ్లు విరివిగా లభించాయి.



బయటపడ్డ ఎరుపు, నలుపు గుండ పెంకులపై బ్రహ్మి లిపిలో 'బుదసా' అని ఉంది. దీంతో ఆ కాలంలో లిపి కూడా ఉండేదని స్పష్టంగా అర్థమవుతుంది.

ఈ ఆధారాలతో పజ్జూరు ప్రముఖ పరిపాలన కేంద్రంగా వర్ధినట్లు తెలుస్తుంది. అంతేగాకుండా ఈ గ్రామంలో కళ్యాణి చాళుక్యులు, రాష్ట్ర కూటులు, కాకతీయులు పాలించిన ఆధారాలు కూడా లభించాయి. క్రీ.శ.1, 2 శతాబ్దాల్లో దక్షణ భారతదేశాన్ని పరిపాలించిన శాతవాహన రాజులు బౌద్ధమతాన్ని ఆచరించారు. పజ్జూరులో తవ్వకాల్లో బౌద్ధులు పూజలు చేసే పూజా మందిరం, చైత్య నిర్మాణం బయటపడింది. వాటిని తర్వాతి కాలంలో మార్చి కట్టిన రాతి గోడల ప్రాకారంతోపాటు వారు ఉపయోగించిన అలంకరణ వస్తువుల బయటపడటంతో బౌద్ధమతం ఈ ప్రాంతంలో విలసిల్లిందని చెప్పవచ్చు.

ఇప్పటికే విరాజిల్లుతున్న శివాలయాలు...

పూర్వం కొన్ని వందల ఏళ్ల క్రితం రాజులకాలంలో మండలంలోని మామిడాల, పజ్జూరు, రాజపేట, తిప్పర్తి, రామలింగాలగూడెం, ఎల్లమ్మగూడెం గ్రామాల్లో నెలకొల్పబడిన శివాలయాలు ఇప్పటికే భక్తులతో విరాజిల్లుతున్నాయి. వాటిలో కొన్ని శిథిలావస్థకు చేరాయి. మామిడాల, పజ్జూరు, రాజుపేట గ్రామాల్లోని శివాలయాల నిర్మాణం, శివలింగాలు ఒకే తీరుగా ఉండడం గమనార్హం. మామిడాల్లోని కొన్ని వందల ఏళ్లక్రితం గడ్డం వంశీయులు నిర్మించిన చెన్నకేశవాలయ ముఖద్వారం దక్షణ వైపుగా ఉంది. ఈ విధంగా దక్షణ ముఖద్వారం గల శివాలయాల్లో భారతదేశంలోనే ఇది రెండోదని స్థానికులు చెబుతున్నారు. మామిడాల్లోని శ్రీ పార్వతీ శంభులింగేశ్వరస్వామి ఆలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. రామలిం గాలగూడెంలో భక్త మార్కెండేయ స్వామి ఆలయం వద్ద వశిష్ట మహర్షి యజ్ఞ యాగాలు చేసినట్లు కథనం. ఆలయ సమీపంలో ఎన్నో శివలింగాలు బయట పడుతుండడంతో ఆ గ్రామానికి రామలింగాలగూడెం అనిపేరు కూడా వచ్చింది. ఈ ఆలయాల వద్ద ప్రతి ఏడాది శివరాత్రి రోజున ఉత్సవాలు జరుగుతుంటాయి.

గొలుసుకట్టు చెరువులు...

కాకతీయుల కాలంలో వ్యవసాయంకోసం నియమించబడిన గొలుసు కట్టు చెరువులు మండలంలో కూడా ఉన్నాయి. పానగల్లు ఉదయసముద్రం నుంచి పజ్జూరు, తిప్పర్తి, చెర్వుపల్లి మీదుగా నీరు చేరేవిధంగా గొలుసు కట్టు చెరువుల నిర్మాణం జరిగింది. దీంతో ఆ రోజుల్లోనే సాగుకు రైతులు చెరువు నీటిని ఉప యోగించుకునే వారు.మండలంలో ఇప్పటికీ చెరువుల ద్వారా 3400ఎకరాలు ఆయకట్టు భూమి ఉంది. ఈ విధంగా తిప్పర్తి మండలంలో క్రీ.పూర్వం నుంచే మానవులు నివసించినట్లు తెలుస్తుంది. రాజుల కాలంలో అనేక ఆలయాలు నిర్మించబడి మండలం చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుంది.

రుద్రమదేవి నడిచిన నేల..

కాకతీయుల కాలంలో ఓరుగల్లు రాజధానిగా పరిపాలించిన రాణి రుద్రమాదేవి ఓరుగల్లు నుంచి బయల్దేరి పిల్లలమర్రి, ఇనుపాముల, చందుపట్ల మీదుగా పజ్జూరు గ్రామాల్లో సేద తీరుతూ పానగల్లు పట్టణం చేరుకునే వారని ఈ ప్రాంత ప్రజలు చెబుతుంటారు. స్వయంగా రుద్రమాదేవి పజ్జూరులో నాగఆరాధన చేపట్టినట్లు, దానివల్లనే పజ్జూరు చుట్టు పక్క గ్రామాల్లో నాగదేవత విగ్రహాలు బయట పడుతున్నట్లు చరిత్రకారులు తెలియజేస్తున్నారు.

అనేక చారిత్రక ఆధారాలు లభించాయి...



తిప్పర్తి మండలంలోని పజ్జూరు, రామలింగాలగూడెం గ్రామాల్లో క్రీ.పూ.1000 నుంచి క్రీ.శ. 1,2,3 శతబ్దాలకు చెందిన అనేక ఆనవాళ్లు లభించాయి. ఆదిమ మానవుల సమాధులు దొరికాయి. ఇంకా చాలా గ్రామాల్లో రైతులు అవగాహన లేక చారిత్రక ఆధారాలను ధ్వంసం చేశారు. భవిష్యత్‌లో మరిన్ని చారిత్రక ఆధారాలను వెలుగులోకి తీసుకురావడానికి ప్రయత్నిస్తాం. దొరికిన ఆనవాళ్ళను భద్రపర్చడం జరిగింది.

- నాగరాజు, పురవాస్తు శాఖ జిల్లా సంచాలకులు

బయటపడ్డ శాసనం...

ఎర్రగడ్డలగూడెం ఆవాస గ్రామమైన గురుగు బావి దగ్గర శిలా శాసనం గోల్కొండ కుతుబ్‌షాహిల పాలనను తెలియజేస్తుంది. క్రీ.శ.1602లో రాయించిన ఈ శిలా శాసనంలో పజ్జూరు విశిష్టతను తెలియజేస్తుంది. వీరి కాలంలో పానగల్లు సర్కారు కింద పజ్జూరు పరగణగా ఉండేది. దీని కేంద్రంగా పాలన చేస్తున్న పానుగంటి నర్సానాయుడు బ్రాహ్మణులు ఇనాం భూమి ఇస్తే వారి సేవకుడైన చామ నర్సయ్య కుమారుడు చామ వెంకటయ్య ఈ శిలా శాసనం వేయించారు. పజ్జూరు పరిగణలో పానుగంటి వంశస్తుల పాలన క్రీ.శ.17వ శతాబ్దం నుంచి 20వ శతాబ్దం వరకు సాగినట్లు చరిత్రకారులు చెబుతారు. తదితర ఎన్నో ఆధారాలు వెలువడ్డాయి. అంతేగాకుండా పజ్జూరు గ్రామపరిధిలో బృహత్‌శిలా యుగం నాటి మానవుల స్మారక శిలలు (మెన్‌హీర్), సమాధులు కూడా ఉన్నాయి. ఆ రోజుల్లోనే ప్రజలు ఇటుకలతో నిర్మించిన ఒక పెద్ద భవన నిర్మాణంకూడా తవ్వకాల్లో బయటపడింది. అందులో గదుల నిర్మాణం కూడా ఉంది. మండలంలోని రామలింగాలగూడెంలో కూడా ఆది మానవులు ఉపయోగించిన రాతి పని ముట్లు, టెర్రకోట మహిమలు, మట్టి గాజు పూసలు బయట పడినాయి. అంతేగాకుండా రాజుపేట, తిప్పర్తి, తదితర గ్రామాల్లో కూడా చారిత్రక ఆనవాళ్లు ఉన్నప్పటికీ రైతులు వాటి గురించి తెలియకపోవడంతో వ్యవసాయ పనుల్లో భాగంగా వాటిని ధ్వంసం చేశారు.



జిల్లా ఉద్యోగులకు

ఈ-లెర్నింగ్

● కేంద్రప్రభుత్వ శిక్షణకు పైలట్‌గా ఎంపిక ● మొదటి దశలో 300 మంది ఎంపిక

● ఉద్యోగులకు పూర్తయిన శిక్షణ ● ప్రతి ఒక్కరికీ వ్యక్తిగత పరీక్ష, ధృవీకరణ పత్రం



శిక్షణను ఇస్తున్న దృశ్యం

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-నల్లగొండ)

మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రభుత్వ ఉద్యోగుల పనితీరును మార్చాలన్న ధ్యేయంతో కేంద్రప్రభుత్వం ఈ-లెర్నింగ్ అనే వినూత్న కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయగా అందులో నూతన రాష్ట్రం తెలంగాణకు అవకాశం దక్కింది. ఈ కార్యక్రమం కింద జిల్లాలో మొదటి దశలో 300మంది అధికారులు, ఉద్యోగులకు శిక్షణ పూర్తయింది. సనాతన పద్ధతులను పక్కకు పెడుతూ పెరిగిన పలు బాధ్యతలు, వేగం, ప్రజలు కేంద్రంగా సేవలు వంటి అంశాలు ప్రధానంగా తీసుకుంటూనే ఉద్యోగి వ్యక్తిగతంగా నాయకత్వ లక్షణాలు, మానసిక సామర్థ్యం పెంచడం వంటి పలు అంశాలు ఈ శిక్షణలో భాగంగా ఉన్నాయి. ఇప్పటివరకు జరిగిన శిక్షణలో ప్రసంగాలు, మహాగ్రంథాలు చేతికి అందించేవారు. ఈ-లెర్నింగ్‌లో మాత్రం శిక్షణ తదుపరి పర్యవేక్షణ, పరీక్ష, ధ్రువీకరణ పత్రం జోడించడంతో ప్రాధాన్యత చేకూరింది. బోధన తీరులోనూ భిన్నంగా గ్రాఫిక్స్‌ను, వ్యక్తిగతంగా మాట్లాడుతున్న రీతిలో పూర్తిగా కంప్యూటర్ పరిజ్ఞానాన్ని వినియోగిస్తుండటంతో సర్వత్రా ఆసక్తి నెలకొంది.



ఈ-లెర్నింగ్...

కోమిట్ (కాంప్రహెన్సివ్ ఆన్‌లైన్ మాడిఫైడ్ మాడ్యుల్స్ ఫర్ ఇండక్షన్ ట్రైనింగ్) అనే కార్యక్రమంలో భాగంగా కేంద్రప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు ఈ-లెర్నింగ్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. మొత్తం 15అంశాలుగా శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించారు. 12 అంశాలు ఉద్యోగికి సంబంధించినవి కాగా మూడు అంశాలు కార్యాలయానికి సంబంధించినవిగా ఉన్నాయి. మొదటి 12లో లక్ష్యనిర్దేశం, వ్యక్తిగత, వ్యవస్థాగత విలువలు, టైం మేనేజ్‌మెంట్ (సమయపాలన), స్ట్రస్ మేనేజ్‌మెంట్ (మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడం), నాయకత్వం, బృందాన్ని తయారు చేసుకోవడం, సమస్యలను పరిష్కరించడం, నిర్ణయాలు తీసుకోవడం, ప్రజల కేంద్రంగా కమ్యూనికేషన్ (ప్రజలతో మెలిగే సమయంలో ప్రవర్తనలో మార్పు), అంతర్గత సంఘర్షణ నిర్మూలన, వ్యక్తిగత మరియు ఉద్యోగ సామర్థ్యం పెంపు, మోటివేషన్ అనే అంశాలు ఉద్యోగికి సంబంధించి ఉన్నాయి. ఇక కార్యాలయానికి సంబంధించి రైట్ టూ ఇన్ఫర్మేషన్ యాక్ట్, ఆఫీస్ ప్రొసీజర్స్ నిర్వహణ, ఫైనాన్షియల్స్ అకౌంట్ అండ్ ప్రాసెస్ అనేవి ఉన్నాయి. జిల్లా నుంచి 300 మందిని ఎంపిక చేయగా ఇందులో జిల్లా, మండల స్థాయి అధికారులతో పాటు ప్రభుత్వ విద్యాసంస్థల ప్రిన్సిపాళ్లు ఉన్నారు. ప్రతి ఉద్యోగికి లాగిన్ అవ్వడానికి పాస్‌వర్డ్ ఇస్తారు. లాగిన్ అయితే యాక్సెస్ వస్తుంది. ఇందులో ఆడియో, వీడియో, స్వీయ ప్రతిస్పందనలు, గ్రాఫిక్స్, క్విజ్, సెల్ఫ్ అవాల్యుషన్ పద్ధతులు ఉంటాయి. రోజుకు 8 గంటల పాటు మూడు రోజులు జిల్లా కేంద్రంలో ఈ శిక్షణ నిర్వహించారు. మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రీసోర్స్ డెవలప్‌మెంట్ సహకారంతో జిల్లాలో శిక్షణను పూర్తి చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న ఉద్యోగులకు 60రోజుల సమయాన్ని ఇస్తారు. 20గంటల పాటు కంప్యూటర్‌తో లాగిన్ అయితే ఆన్‌లైన్ మదింపు పూర్తవుతుంది. విజయవంతంగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కేంద్రం ధ్రువీకరణ పత్రాలు అందజేస్తుంది. 60 రోజుల్లో 20 గంటల పాటు సమయం కేటాయించకపోతే పాస్‌వర్డ్ రద్దయిపోతుంది. ప్రతి ఉద్యోగికి ప్రత్యేకంగా పాస్‌వర్డ్‌ను ఇచ్చారు. కార్యక్రమాన్ని మహాత్మాగాంధీ యూనివర్సిటీలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ ప్రారంభించారు.



శిక్షణకు హాజరైన ఉద్యోగులు

ఈ లెర్నింగ్ వినూత్న విధానం

● తరాల పరమేష్ యాదవ్, మాస్టర్ ట్రైనర్



ఈ-లెర్నింగ్ కార్యక్రమం పూర్తిగా వినూత్న విధానం. ఒక సినిమా చూస్తున్న తరహాలో శిక్షణ పూర్తిగా ఉంటుంది. ఎక్కడా పుస్తకాలు చదివిన రీతిలో ఉండదు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, మానవతా విలువలు పెంచేలా, లక్ష్యాలు నిర్దేశించుకునేలా ఒకేసారి ఒక ఉద్యోగికి ఆరు పనులు చేయాల్సి వస్తే వాటిని సమర్థంగా పూర్తి చేయడం ఎలా అనే అంశాలు ఈ శిక్షణలో ఉన్నాయి. ఉద్యోగి నేర్చుకున్నాడా? లేదా అనేది పూర్తిగా తెలిసిపోతుంది. ఇప్పటి వరకూ ఉన్న శిక్షణలో హాజరు తీసుకోవడం, సిలబస్ ఇవ్వడం వరకే పరిమితమయ్యాం. ఈ-లెర్నింగ్ ద్వారా ప్రతి ఉద్యోగి పూర్తిగా భాగస్వామి అయి నిర్ధారించిన పరీక్ష ఉత్తీర్ణుడు కావాల్సి ఉంటుంది. దీంతో శిక్షణ కార్యక్రమం 90 శాతానికి పైగా ఉపయోగపడే అవకాశం ఉంది.

రెండు రోజులు

విస్తారంగా వానలు

నల్లగొండ: నల్లగొండ జిల్లాలో రెండు రోజుల పాటు విస్తారంగా వానలు పడ్డాయి. గురువారం 31 మండలాల్లో వర్షం కురిసింది. వేములపల్లిలో 82.6 మి.మీ., నిడమనూరులో 80.2 మి.మీ., మాడ్గులపల్లిలో 73.8 మి.మీ., కనగల్‌లో 73.0 మి.మీ., మిర్యాలగూడలో 67.6 మి.మీ., మునుగోడులో 65.8 మి.మీ, నకిరేకల్‌లో 59.7 మి.మీ., అనుములలో 58.4 మి.మీ., చండూరులో 51.4 మి.మీ., తిరుమలగిరిలో(సాగర్)48.6 మి.మీ., పెద్దవూరలో 48.6 మి.మీ., తిప్పర్తిలో 48.5మి.మీ., త్రిపురారంలో 47.4 మి.మీ., అడవిదేవులపల్లిలో 46.8 మి.మీ., గుండ్లపల్లిలో 38.4 మి.మీ., చందంపేటలో 38.4 మి.మీ., దామరచర్లలో 36.5 మి.మీ., గుర్రంపోడులో 28.6 మి.మీ. వానపడింది. అదేవిధంగా కట్టంగూరులో 27.2 మి.మీ., నేరేడుగొమ్మలో 26.4 మి.మీ., పీఏపల్లిలో 23.2మి.మీ., నల్లగొండ 21.1 మి. మీ., నాంపల్లిలో 16.8 మి.మీ., కొండమల్లేపల్లిలో 13.0 మి.మీ., శాలిగౌరారం 12.8 మి.మీ., దేవరకొండ 12.6 మి.మీ., చింతపల్లి 10.8 మి.మీ. వానపడింది. అదేవిధంగా శుక్రవారం 29 మండలాల్లో వర్షం పడింది. మర్రిగూడలో 18.6 మి.మీ., నకిరేకల్‌లో 18.4 మి.మీ., నల్లగొండలో 17.1 మి.మీ., నాంపల్లిలో 12.4 మి.మీ. చొప్పున వర్షం పడింది.

ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలి

● కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్



వీటీ కాలనీలో పూజలు చేస్తున్న కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి

నల్లగొండ కల్చరల్: తొమ్మిది రోజుల పాటు నిర్వహించే గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో ప్రశాంతంగా నిర్వహించుకోవాలని కలెక్టర్ గౌరవ్‌ఉప్పల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని వీటీకాలనీ సెంటర్‌లో గల పంచముఖ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహానికి ఆయన తొలిపూజ నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల విఘ్నాలు తొలిగి సుఖసంతోషాలతో జీవించాలని కాంక్షించారు. ప్రకృతిసిద్ధమైన మట్టితో తయారు చే సిన గణనాథులను ప్రతిష్ఠించి పర్యావరణాన్ని కాపాడే విధం గా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఎస్పీ ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ పట్టణంలో నవరాత్రి ఉత్సవాల ను ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీసుశాఖ అన్ని ఏర్పా ట్లు చేసిందని అన్నారు. కౌన్సిలర్ రావుల శ్రీనివాస్‌రెడ్డి, ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్ మాట్లాడుతూ పట్టణంలో సుమారు 400 వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారని, ప్రతి మండపం వద్ద గణనాథుడిని భక్తితో పూజలు చేసి ప్రశాంత వాతావరణంలో ఉత్సవాలు జరుపుకుని ఆదర్శంగా నిలవాలన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ సుధాకర్, తహసీల్దార్ వినయ్‌కుమార్, నిమ్మల రాజశేఖర్‌రెడ్డి, గోలి ఏడుకొండలు, అలుగుబెల్లి కరుణాకర్ రెడ్డి, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, మొరిశెట్టి నాగేశ్వర్ రావు, బొజ్జ నాగరాజు, ఆవుల రామన్న యాదవ్, గుండెబోయిన వెంకటేశ్వర్లుయాదవ్, సిరిగిరి సురేష్‌రెడ్డి, బొజ్జ శేఖర్, నాగిరెడ్డి, అభిలాష్, విగ్రహదాత వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

మినీ లోకం



మంచి మాట

వీరులు
అపజయాలను చూసి
కుంగిపోరు.
విజయం
సాధించేవరకు
పోరాటం చేస్తారు.



● స్వామి వివేకానంద

సమాచారం

రేపు జాబ్ మేళా

నల్లగొండ విద్య: జిల్లాకేంద్రంలోని నీలగిరి డిగ్రీ, పీజీ కళాశాలలో ఈ నెల 28వ తేదీన స్కైక్వాడ్ ఎలక్ట్రానిక్ అండ్ అప్లికేషన్స్ ప్రైవేట్ కంపెనీ ఆధ్వర్యంలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్ మేళాలో ఇంటర్, ఐటీఐ, డిప్లొమా ఉత్తీర్ణులైన వారు హాజరై సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 08682-224539, 9177933967 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

రేపు స.హ.వికాస సమితి

రాష్ట్ర ప్రథమ మహాసభ

నల్లగొండ విద్య: సమాచార హక్కు వికాస సమితి రాష్ట్రస్థాయి ప్రథమ మహా సభ, అవగాన సదస్సును ఈ నెల 28వ తేదీన జిల్లా కేంద్రంలోని టౌన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు సమితి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కన్నెకంటి క్రాంతికుమార్, ఎన్నమళ్ల భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సుకు ప్రజలు, యువత అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

ఎన్జీ కళాశాలలో మహిళా

సమానత్వ దినోత్సవం

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని ఎన్జీ కళాశాలలో కళాశాల ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్, ఇంటర్నల్ కాంప్లెయింట్ కమిటీ, ఎన్ఎస్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం మహిళా సమానత్వ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అడ్వకేట్ నఫీజ్‌ఫాతిమా మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలను రూపుమాపాలంటే సమాజంలో మరింత మార్పు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఆ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్‌రెడ్డి, నిర్వాహకులు ఎన్.దీపిక, జి.ఉషారాణి, సత్యవేణి, శ్రీదేవి, రహత్‌ఖానమ్, హరిత, అరవింద, సంధ్య పాల్గొన్నారు.

జిల్లాలో డేరా బాబా పాగా



దేరా బాబా ఆశ్రమంలోని ఇల్లు

● జాతీయ రహదారిపై రూ.30కోట్లు విలువ చేసే 55 ఎకరాల భూమి

చిట్యాల: దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన డేర సచ్చా సౌధ నీడలు తెలంగాణకూ విస్తరించాయి. పంజాబ్, హరియానాలో ఆధ్యాత్మిక గురువుగా పేరొందిన గుర్మీత్ రాంరహీం సింగ్ బాబా ఆస్తులు రాష్ట్రంలోనూ వెలుగు చూశాయి. లైంగిక వేధింపుల కేసులో సీబీఐ కోర్టు దోషిగా నిర్ధారించిన వివాదాస్పద ఆధ్యాత్మిక గురువు డేరా సచ్చా సౌధ అధినేత గుర్మీత్ రాంరహీం సింగ్ బాబా హైదరాబాద్‌కు సమీపంలో 65వ నెంబర్ జాతీయరహదారిపై ఉన్న నల్లగొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడులో సుమారు 55 ఎకరాల భూమి డేర సచ్చా సౌధ పేరుమీద కొనుగోలు చేశారు. ఈ భూమిని 2008 నుంచి 2015 వరకు పలుమార్లు కొనుగోలు చేయగా, ట్రస్టు పేరున రిజిస్ట్రేషన్ చేయించారు. ట్రస్టు భూమి ఎగ్జిక్యూటివ్ మెంబర్ పురుషోత్తం లాల్, కిషన్ సేవాధారతో పాటు మరికొందరి పేరు మీద రిజిస్ట్రరై ఉంది. భూమిని చుట్టూ ప్రహరీ కూడా కట్టారు. అందులో మూడు గదులతో రేకుల ఇళ్లు నిర్మించారు. ప్రస్తుతం ఈ భూమి విలువ సుమారు రూ.30కోట్ల వరకు ఉంటుంది. సేవా కార్యక్రమాలు చేపట్టడానికే ఆశ్రమాన్ని ఇక్కడ ఏర్పాటు చేసినట్లు నిర్వహకులు చెబుతున్నారు. ఈ భూమిని కొనుగోలుచేసిన సమయంలో గానీ, నిర్మాణ సమయంలో గానీ స్వచ్ఛా సౌధ అధినేత రాంరహీం బాబా ఇంత వరకు ఈ ఆశ్రమానికి వచ్చిన దాఖాలు లేవు. హరియానా నుంచి అప్పడప్పుడు బాబా అనుచరులు ఇక్కడికి వచ్చిపోతుంటారు. ఆశ్రమం కోసం కొనుగోలుచేసిన ఈ భూమి చుట్టూ నిర్మించిన ఎత్తయిన ప్రహరీ, రెండు గదుల ఇళ్లు తప్పా ఎలాంటి నిర్మాణాలు ఇక్కడ చేపట్టలేదు. హైదరాబాద్‌కు సమీపంలో ఉన్న ఈ భూమిలో భవిష్యత్తులో డేరా సచ్చాసౌధా కార్యకలాపాలు కొనసాగించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసింది. లైంగిక వేధింపుల కేసులో సీబీఐ కోర్టు డేరా బాబాను దోషిగా నిర్ధారించాక ఒకొక్కటిగా ఆయన కార్యకలాపాలు వెలుగులోకి వస్తున్నాయి. ఇప్పటి వరకు పంజాబ్, హరియానాలకే పరిమితమైన ఆయన కార్యకలాపాలు, ఆస్తులు తెలంగాణలో సైతం వెలుగు చూడడం చూస్తుంటే రాష్ట్రంలో విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించినట్టు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, ఆశ్రమం కోసం కొనుగోలు చేసిన భూమిలో 18 ఎకరాల అసైన్డ్ కూడా ఉందని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు ఆశ్రమ నిర్వాహకులకు నోటీసులు ఇచ్చారు. అంతేగాక ప్రహరీ కూడా నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని తెలిసింది. కాల్వ నీరు పోకుండా అడ్డంగా ప్రహరీ నిర్మించడంతో పంట పొలాలు మునిగిపోతున్నాయని స్థానిక రైతులు వాపోతున్నారు. సేవా కార్యక్రమాల కోసమే ఆశ్రమం ఏర్పాటు చేశామని చెబుతున్న నిర్వాహకులు పంచాయతీకి బోరు అద్దెకు ఇచ్చి నెలకు రూ.5వేలు తీసుకోవడం కొసమెరుపు.





కాల్వకు అడ్డంగా నిర్మించిన ఆశ్రమం ప్రహరీ

● మా బాబా మంచోడు



మా బాబా మంచోడని, కేసు నుంచి ఆయన బయట పడతారని ఆశ్రమాన్ని చూస్తున్న శ్యాంలాల్ తెలిపారు. అసైన్డ్ భూమి అని తెలియక కొనుగోలు చేశాం. క్రమబద్ధీకరణకు దరఖాస్తు కూడా చేసుకున్నాం.

శ్యాంలాల్, ఆశ్రమ నిర్వాహకుడు

● ఉచితంగా సినిమా

చౌటుప్పల్ రూరల్: డేరా బాబా స్వీయ దర్శక నిర్మాణంలో నటించిన ఎంఎస్‌జీ-2 సినిమా చౌటుప్పల్‌లో సంవత్సరం క్రితం ప్రదర్శించారు. ఎంఎస్‌జీ-1, 2 పేరుతో ఈ సినిమా స్థానిక శ్రీనివాస థియేటర్‌లో 20 రోజులు, అంజిరెడ్డి థియేటర్‌లో 15 రోజులు ప్రదర్శించారు. ఉచితంగానే ఈ సినిమాను ప్రదర్శించారు. ఆటోలో ఈ సినిమా ప్రచారం భారీగా చేశారు. చౌటుప్పల్ మండలంతోపాటు వివిధ మండలాలు, గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. అంతేగాక గ్రామాల్లో ఉచితంగా టికెట్లు కూడా అందజేశారు. వేలాది మంది ఈ సినిమాను తిలకించారు. పూర్తిగా ఆధ్యాత్మిక భావాలతో ఉన్న సినిమాలో డేరా బాబా దేవుడిగా నటించారు. మహిమ గల దేవుడిగా ఆపదలో ఎవరున్నా తనను స్మరిస్తే సమస్యలు తీరుతాయని సినిమాలో చూపించారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను కలిగి ఈ ఉండాలనేది సినిమా ఉద్దేశం. లక్షల రూపాయాల వ్యయంతో సినిమాను ఉచితంగా ప్రదర్శిచడంపై స్థానిక ప్రజలు ఆశ్చర్యపోయారు. కాగా, డేరా బాబా భక్తులు కూడా చౌటుప్పల్‌లో చాలా మంది ఉన్నారు.



విద్యార్థులకు సైబర్ పాఠాలు

- వచ్చే ఏడాది నుంచి 9, 10 తరగతుల వారికి
- పెడదోవపట్టకుండా ముందస్తు చర్యలు
- సైబర్ పీస్ ఫౌండేషన్‌తో ప్రభుత్వం చర్చలు
- నేరాలు అరికట్టడమే లక్ష్యం

(కలెక్టరేట్, సూర్యాపేట)

ప్రస్తుత సమాజంలో ఆధుకనిక సాంకేతిక పరిజ్ఞానం పరుగులు పెడుతోంది. ప్రతి ఒక్కరూ సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించేందుకు ఆసక్తి చూపుతున్నారు. అయితే ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వల్ల ఎంత ఉపయోగముందో అదే స్థాయిలో ప్రమాదం కూడా ఉంది. ఇటీవల చాలా మంది సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. అదే విధంగా సైబర్ దాడులూ అధికమయ్యాయి. వాటితో పాటు సోషల్ మీడియాలో సైతం లేనిపోని విషయాలు పోస్టింగ్‌లు పెడుతున్నారు. దీంతో పలు సందర్భాల్లో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. అంతేగాక బ్లూవేల్ లాంటి ఆటలు ఆడుతూ విద్యార్థులు ఆత్మహత్యలకూ పాల్పడుతున్నారు. వాటిని నియంత్రించేందుకు ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగా ప్రభుత్వం వచ్చే విద్యాసంవత్సరం నుంచి ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10వ తరగతి విద్యార్థులకు సైబర్ రక్షణపై పాఠాలు ప్రవేశపెట్టనుంది. అందుకోసం ఇప్పటికే సైబర్ పీస్ అనే ఫౌండేషన్‌తో చర్చలు నిర్వహించింది.

సైబర్ తరగతులు

జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోని 9, 10వ తరగతి చదివే విద్యార్థులకు వచ్చే విద్యాసంవత్సరం నుంచి సైబర్ రక్షణపై పాఠాలు బోధించనున్నారు. ఈ పాఠ్యాంశంలో సైబర్ శుభ్రత, ఆన్‌లైన్ రక్షణ, సోషల్ మీడియాలో ఏం చేయాలి, ఏం చేయకూడదు లాంటి విషయాలు బోధిస్తారు. అందుకోసం ముందుగా ఉపాధ్యాయులకు సైబర్ రక్షణపై శిక్షణ ఇచ్చి తర్వాత విద్యార్థులకు బోధించాలని రాష్ట్ర ఐటీశాఖ భావిస్తోంది.

భవిష్యత్‌కు ఎంతో ప్రయోజనం

విద్యార్థుల భవిష్యత్‌కు సైబర్ రక్షణ పాఠాలు ఉపయోగపడనున్నాయి. ప్రధానంగా విద్యార్థులు అభివృద్ధి చెందాలన్నా, చెడు మార్గాల దారి పట్టాలన్నా ఇంటర్ దశ ఎంతో కీలకం. 9, 10వ తరగతులు పూర్తి కాగానే విద్యార్థులు ఇంటర్ విద్య అభ్యసిస్తుంటారు. ఈ దశలో వారికి కొంతమేర సమాజం పట్ల అవగాహన కలుగుతుంది. దీంతో ఇంటర్ దశ విద్యార్థుల భవిష్యత్ అభివృద్ధికి కీలకం. ఈ నేపథ్యంలో విద్యార్థులు చెడు మార్గాలకు వెళ్లకుండా ఉండేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇటీవల విద్యార్థులు ఇంటర్‌నెట్ ద్వారా సమాజంలో జరుగుతున్న మంచి, చెడును గమనిస్తున్నారు. ప్రతి విద్యార్థి అండ్రాయిడ్ ఫోన్ ఆపరేట్ చేయగలుగుతున్నారు. అంతేగాక ఆన్‌లైన్‌లో అనేక విషయాలు గమనిస్తున్నారు. కొందరు పలు చెడు వ్యసనాలకూ అలవాటు పడుతున్నారు. అందుకోసం విద్యార్థులకు ముందుగానే సైబర్ రక్షణపై అవగాహన కల్పిస్తే చెడు మార్గాలకు దూరంగా ఉండే అవకాశం ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

పేట జిల్లాలో 223 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు

సూర్యాపేట జిల్లాలో 223 ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. అందులో వచ్చే విద్యాసంవత్సరం నుంచి విద్యార్థులకు సైబర్ రక్షణపై పాఠాలు బోధించనున్నారు. 9, 10వ తరగతి విద్యార్థులకు మాత్రమే సైబర్ రక్షణపై పాఠ్యాంశాలు బోధించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోంది. దీంతో జిల్లాలో సుమారు 20వేల మంది విద్యార్థులకు ప్రయోజనం కలగనుంది. ముందుగా సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన ఉన్న ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చిన అనంతరం విద్యార్థులకు పాఠాలు బోధించేలా ప్రభుత్వం చర్యలు చేపట్టేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తోంది.




● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1:00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :** 4.00 ప్రత్యేక దర్శనాలు, 5:00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.

● సాగర్ సమాచారం



నాగార్జునసాగర్ :

నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.10 (అడుగులు)
(115.46 టీఎంసీలు)

నీటి విడుదల


ఎడమ కాల్వ : నిల్
కుడి కాల్వ : నిల్
జలవిద్యుత్ కేంద్రం : నిల్
ఎస్ఎల్‌బీసీ : 529 క్యూసెక్కులు
అవుట్ ఫ్లో : 750 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : నిల్
శ్రీశైలం నీటిమట్టం : 782.40 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 638.9 అడుగులు
ఇన్‌ఫ్లో : 540 క్యూసెక్కులు
అవుట్‌ఫ్లో : 250 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.71 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్
అవుట్ ఫ్లో : నిల్

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటి మట్టం 21 అడుగులు కాగా, 21 అడుగులుగా నమోదైంది.

పరిశుభ్రతే స్వచ్ఛ పక్వాడా...

లక్ష్యం



● పక్షం రోజుల పాటు పాఠశాలల్లో కార్యక్రమం
● విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్ల భాగస్వామ్యం
● కేంద్రం నిర్ణయాన్ని అమలు చేయనున్న ప్రభుత్వం

(కోదాడ)

భావితరాల భవిష్యత్, పరిసరాల సమతుల్యతే లక్ష్యం గా కేంద్రం స్వచ్ఛభారత్‌తో ముందుకెళ్తోంది. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వాడవాడలా పరిసరాల, వ్యక్తిగత పరిశుభ్రత, మరుగుదొడ్ల వాడ కంపై అవగాహన కల్పించేందుకు స్వచ్ఛ పక్వాడా (పరిసరాల పరిశుభ్రత) పథకం అమలుకు శ్రీకారం చుట్టింది. పథకం అమలుకు సెప్టెంబర్ 1నుంచి 15వరకు దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో ప్రణాళిక సిద్ధం చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పరిసరాల శుభ్రతే ప్రధాన ధ్యేయంగా ఇప్పటికే విద్యాశాఖకు ఆదేశాలు జారీచేసింది. స్వచ్ఛ పక్వాడా అమలుకు రాష్ట్ర ప్రభుత్వం విద్యాధికారులకు ఉత్తర్వులు జారీచేసి, 15రోజులపాటు జరిగే కార్యాచరణను అధికారులకు అందజేసింది. ఇదిలాఉంటే 15రోజులపాటు విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలల భాగస్వామ్యంతో జరిగే పరిసరాల పరిశుభ్రత కార్యక్రమంలో కార్యదక్షతతో పనిచేసే వారిని గుర్తించి రాష్ట్ర ఉన్నతాధికారులు అవార్డులు అందజేయనున్నట్లు విద్యాధికారులు పేర్కొంటున్నారు. సెప్టెంబర్1నుంచి 15వరకు విద్యార్థులు, ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు కేంద్ర ప్రభుత్వ పథక అమలుకు సిద్ధమయ్యారు. కేంద్రం ప్రవేశపెడుతున్న ఈ పథకంపై విద్యానిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉమ్మడి జిల్లాలో 4,234 పాఠశాలలు

ఉమ్మడి జిల్లాలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు 4,234 ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో సుమారు 5,18,183మంది విద్యార్థులు విద్యభ్యాసం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే కార్యక్రమంలో భాగస్వామ్యమయ్యే విద్యార్థులకు పరిసరాల పరిశుభ్రతపై క్విజ్ పోటీలు, వ్యాచరచన పోటీలతోపాటు ఉదయంవేళ నిర్వహించే అసెంబ్లీలో ఉపన్యాసం చేసేందుకు వీలు కల్పించే పథకానికి ఉపాధ్యాయులు సిద్ధం చేసినట్లు సమాచారం.

పథకం అమలు తీరు ఇలా...

సెప్టెంబర్ 1న స్వచ్ఛ పక్వాడాను పటిష్టంగా అమలు చేస్తామంటూ విద్యార్థులు, ఉపాధ్యాయులతో ప్రతిజ్ఞ కార్యక్రమం. 2న స్వచ్ఛతపై అవగాహన సదస్సులు పాఠశాలలో నిర్వహించడం. సదస్సులో ఎస్ఎంసీ ఛైర్మన్లతోపాటు తల్లిదండ్రులను భాగస్వామ్యం చేయటం. అంతేగాక పరిశుభ్రత పాటిండటంవల్ల చేకూరే ప్రయోజనాలపై అవగాహన కల్పించడం. తల్లిదండ్రులు, విద్యార్థులు, ఎస్ఎంసీ ఛైర్మన్లు నేర్చుకున్న అంశాలను తమ ఇళ్ల పక్కన ఉన్నవారికి వివరిస్తూ పరిసరాల పరిశుభ్రతపై చైతన్య పర్చటం. 3న పాఠశాల పరిసరాలలో, సమీప ప్రాంతాల్లో పరిశుభ్రత తీరుతెన్నులను ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిశీలించి పరిసరవాసులతో మాట్లాడి పర్యావరణ పరిరక్షణ ఫలితాలు వివరించడం. 4,5,6న సెలవు దినాలు. 7న భోజనం చేయటానికి ముందు చేతులు శుభ్రపర్చు కోవటంవల్ల కలిగే ప్రయోజనాలను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరిస్తారు. ఆయా అంశాలను విద్యార్థులు తల్లిదండ్రులకు, పరిసరవాసులకు వివరించి అంటురోగాల నుంచి బయటపడేందుకు కృషి చేయటం. 8న వ్యక్తిగత ఆరోగ్యంపై శ్రద్ధ, తీసు కోవాల్సిన ఆహారంపై అవగాహన కల్పిస్తారు. 9న మరుగుదొడ్ల వాడకంపై ప్రజలకు అవగా హన కల్పిస్తూ, మలమూత్ర విసర్జన అనంతరం కాళ్లు, చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల అంటువ్యాధులు దరిచేరవని ప్రజలకు చైతన్యపర్చడం. 10న విద్యార్థులు 'ఆరుబయట మలమూత్ర విసర్జన వద్దు'లాంటి నినాదాలు ఇస్తూ వాడవాడలా ర్యాలీలు నిర్వహిస్తూ పరిసరాల పరిశుభ్రతపై ప్రజల ను చైతన్యవంతం చేయటం. 11న విద్యార్థులు స్వచ్ఛ ప్రాధాన్యతను తెలుపుతూ సర్పంచ్‌లు, ఇతర ప్రజా ప్రతినిధులకు లేఖలు రాయటం. కేంద్రంలోని ఎంహెచ్ఆర్‌డీకి తాము చేసిన పని వివరాలను పంపుతూ లేఖలు రాయటం. 12న రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు జిల్లా, మండల, ప్రాథమిక స్థాయిలో విద్యార్థులు స్వచ్ఛ పక్వాడాను అమలు చేసిన తీరును పరిశీలించడం. అనంతరం 19న ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పరిసరాల పరిశుభ్రతకు చేపట్టిన కార్యక్రమాలు, అవగాహన సదస్సులను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ ప్రభు త్వానికి నివేదించడం. ఇలా విద్యార్థుల భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రతకు స్వచ్ఛత్ పక్వాడా పథకం అమలుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళికను సిద్ధం చేశాయి.

పటిష్టంగా అమలు చేసిన వారికి బహుమతి

స్వచ్ఛ పక్వాడాలో 15రోజుల పాటు భాగస్వామ్యమై పరిసరాల పరిశుభ్రతకు విశేషంగా కృషి చేసిన విద్యార్థులు, ఉపాధ్యాయులు, పాఠశాలలను స్వచ్ఛత్ పక్వాడా పథకానికి ఎంపిక చేయనున్నట్లు సమాచారం. నగదు పారితోషికం తోపాటు ప్రశం సాపత్రం అందజేయనున్నట్లు విద్యాధికారులు పేర్కొంటున్నారు.

గ్రామీణ యువతకు నైపుణ్యావృద్ధి శిక్షణ

● పంచాయతీకి వంద 100 ఎంపిక ● ఉపాధి, ఉద్యోగాల కల్పన దిశగా కార్యాచరణ ● జిల్లాలో 33వేల మంది యువతకు ప్రయోజనం

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

గ్రామీణ యువతలో నైపుణ్యాన్ని అభివృద్ధిచేసి, ఉపాధి, ఉద్యోగాల కల్పనకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యాచరణను అమలు చేయనున్నాయి. యువతకు ఆసక్తి, నైపుణ్యం ఉన్నరంగాల్లో శిక్షణ ఇచ్చి.. వారికి ఉపాధి, ఉద్యోగాలు కల్పించడానికి గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జిల్లాల్లో పెద్దఎత్తున ఉద్యోగమేళాలు నిర్వహించాలని నిర్ణయించాయి. ఇందుకు కేంద్ర ప్రభుత్వం నిధులను, మౌలిక వసతులను కల్పించడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అమలుచేస్తున్న దీనదయాల్ కౌశల్యయోజన, జాతీయబ్యాంకుల ఆధ్వర్యంలోని గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థలను అనుసంధానం చేయనున్నారు. జిల్లాలోని ప్రతి పంచాయతీ పరిధిలో కనీసం వందమంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణతోపాటు ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పించే దిశగా రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి సంస్థల ద్వారా ప్రత్యేక కార్యక్రమాన్ని అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం సూచనలు జారీ చేసింది.

పంచాయతీకి వంద మందికి..

రాష్ట్ర ప్రభుత్వాలకు జారీచేసిన సూచనల ప్రకారం జిల్లాలోని ప్రతి గ్రామపంచాయతీకి వందమంది యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడమే కాకుండా.. ఆయారంగాల్లో వారికి స్వయం ఉపాధి, లేదా ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. ప్రతి గ్రామపంచాయతీలో 15-35 సంవత్సరాల మధ్యగల వందమంది యువత జాబితాను రూపొందించాలి. వారిలో 45మంది యువతులు తప్పనిసరి. వీరిలో ఆసక్తిగల రంగంలో స్వయం ఉపాధికి లేదంటే.. ప్రస్తుతం స్వయం ఉపాధి పొందుతున్న రంగంలోనే పునశ్చరణకు నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ అందించనున్నారు. కొత్తగా ఉపాధి పొందడానికి శిక్షణ పొందుతున్న యువతకు కనీసం 200



గంటలు, ప్రస్తుతం ఉపాధి పొందుతున్న వారికి పునశ్చరణకోసం కనీసం 80గంటలు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించాలని నిర్ణయించారు. గ్రామాల్లో శిక్షణకోసం నమోదు చేసుకున్న యువతకు శిక్షణ అందించడానికి అవసరమైన నైపుణ్యాభివృద్ధి శిక్షణశిబిరాలను ఎక్కడెక్కడ ఏర్పాటు చేయాలనేది సెప్టెంబరు 10వతేదీలోగా రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రకటించనుంది. ఈనైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన యువతకు మూడు మాసాల్లోనే ఉపాధి ఉద్యోగావకాశాలు కల్పించాల్సి ఉంటుంది. నైపుణ్యాభివృద్ధి శిక్షణ విజయవంతంగా పూర్తి చేసుకున్న వారిలో కనీసం 70శాతం మంది పరి శ్రమలు, సంస్థల్లో ఉద్యోగాలు, లేదా ప్రభుత్వ ప్రోత్సాహంలో స్వయం ఉపాధి అవకాశాలను కల్పించాలనేది లక్ష్యం. ఇందుకోసం ప్రతి జిల్లాలో ప్రభుత్వమే ప్రత్యేక ఉద్యోగ మేళాలు నిర్వహించి ఉద్యోగ, ఉపాధికల్పనకు చర్యలు చేపట్టనున్నాయి. కేంద్ర ప్రభుత్వ దీనదయాల్ కౌశల్య యోజన, బ్యాంకుల శిక్షణ సంస్థల ద్వారా పెద్ద ఎత్తున గ్రామీణ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలని కేంద్రం నిర్ణయంమేరకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికలను గ్రామీణాభివృద్ధి సంస్థ రూపొందించనుంది.

జిల్లాలో 33వేల యువతకు ప్రయోజనం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి, ఉద్యోగ శిక్షణకు చేపడుతున్న ప్రత్యేక కార్యాచరణ పథకం ద్వారా యాదాద్రి భువనగిరి జిల్లా దాదాపు 33వేల మందికి ప్రయోజనం చేకూరనుంది. జిల్లాలోని 16మండలాల్లో 18-35 సంవత్సరాల వయస్సుగల నిరుద్యోగ యువత సుమారు 2లక్షల మంది వరకు ఉంటారని అంచనా.. జిల్లాలో 334 పంచాయతీల్లో వందమంది చొప్పున 33,400 మందికి నైపుణ్యాభివృద్ధి శిక్షణకు కేంద్ర ప్రభుత్వ తోడ్పాటు అందడమే కాకుండా.. ఉద్యోగ, ఉపాధి కల్పనకు అవకాశాలు ఏర్పడనున్నాయి. హైదరాబాద్ నగరానికి సమీపంలోగల జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలకోసం జిల్లా యంత్రాంగం ఇప్పటికే పలు స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలతోపాటు ఉద్యోగ మేళాలు నిర్వహిస్తున్నాయి. వివిధ కంపెనీల్లో ఉద్యోగాలకు ఇంటర్వ్యూలకోసం ప్రయోగాత్మకంగా పర్మినెంట్ జాబ్‌సెంటర్‌ను కూడా ఏర్పాటుచేశారు. యాదగిరిగుట్ట, ఆలేరు, పోచంపల్లివంటి ప్రాంతాల్లో మహిళలకు చేతివృత్తులు, కుటీర పరిశ్రమలపై నైపుణ్య శిక్షణసైతం అందించే కార్యక్రమాలు చేపట్టింది. ఈ కార్యక్రమాల ద్వారా జిల్లాలో కనీసం 20వేల మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోంది. అయితే ప్రస్తుతం తాజాగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా అమలు చేయనున్న పంచాయతీకి వంద మందికి నైపుణ్య శిక్షణ, ఉపాధి, ఉద్యోగ అవకాశాల కల్పనతో మరింత ముందుకు సాగుతుందని భావిస్తున్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ఆర్థిక విషయాల్లో సన్నిహితుల సహకారం లభిస్తుంది. మెడికల్ క్లెయిములు మంజూరవుతాయి. పెట్టుబడులు లాభిస్తాయి. వైద్యం, పరిశ్రమలు, హోటల్ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం.

మిథునరాశి: (మే21-జూన్21): పరిశ్రమలు, వ్యవసాయం, రిటైల్ రంగాల వారికి ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల ఆరోగ్యం మెరుగవుతుంది. వృత్తి, వ్యాపారాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): సంకల్పం నెరవేరుతుంది. స్టేషనరీ, ఏజెన్సీలు, రవాణా, విద్యా సంస్థలకు చెందిన వారు సృజనాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. కుటుంబ సభ్యుల కోసం విలువైన కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రయాణాలు, చర్చలకు సంబంధించి ముఖ్య నిర్ణయాలు తీసుకుంటారు. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. విద్యార్థులు ప్రోత్సాహకరం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): పొదుపు పథకాలు, పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సినీ, రాజకీయ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఉన్నత విద్య, విదేశీవ్యవహారాలకు అనుకూలం. రాజకీయ, సినీ రంగాల వారు గతాన్ని సమీక్షించుకుంటారు. ప్రయాణాలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలు, చర్చలు ఆనందం కలిగిస్తాయి. పెట్టుబడుల్లో జాగ్రత్త అవసరం.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): సినీ, రాజకీయ రంగాల వారు గౌరవ మన్ననలు అందుకుంటారు. పెద్దల సహకారంతో ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖును కలుసుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): ఆర్థికపరమైన సమావేశాలు, చర్చలు ఫలిస్తాయి. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది. సహకార సంఘాలు, యూనియన్‌లకు చెందిన పనుల్లో లక్ష్యాలు సాధిస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ఇంక్రిమెంట్లు అందుకుంటారు. వ్యాపార రంగంలోని వారికి ఆర్థికంగా లాభిస్తుంది. పింఛన్, బీమా, మ్యూచ్యువల్ ఫండ్ రంగాల వారికి ప్రోత్సాహకరం. రుణ ప్రయత్నాల్లో పెద్దల సహకారం లభిస్తుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): వేడుకలు, శుభకార్యాల్లో కీలక పాత్ర పోషిస్తారు. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. న్యాయం, బోధన, కమ్యూనికేషన్ రంగాల వారికి ప్రోత్సాహకరంగా ఉంటుంది. సంకల్పం నెరవేరుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
INIARA స్వప్నమాల్ ఎ/సి - బీదర్

INDRA FILMS RELEASE

కన్నడ కంటీరవ డా॥ రాజ్‌కుమార్ మేనల్లుడు నటించిన భారీ చిత్రం

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



PRASADS - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఎ/సి - మాదాపూర్
PVR ఎ/సి - బంజారాహిల్స్
PVR ఎ/సి - పంజాగుట్ట
PVR ఎ/సి - కూకట్‌పల్లి
INOX - బంజారాహిల్స్
INOX ఎ/సి - కాచిగూడ
ఎ/సి - అమీర్‌పేట్
ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి
Cinépolis ఎ/సి - అత్తాపూర్
TIVOLI - సికింద్రాబాద్
Cine Planet ఎ/సి - కొంపల్లి
మీరజ్ - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
సినీటౌన్ - మియాపూర్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ - కరీంనగర్
ఎస్2 - వరంగల్

శ్రీ రాజ రాజేశ్వరి ఫిలిమ్స్ - 9030161717, 9912233279

సెప్టెంబర్ 1న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి క్రాస్ రోడ్స్

అడ్వాన్స్ బుకింగ్ ఇవ్వబడును

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ
బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్
లియోనియో ఎ/సి - శామీర్‌పేట్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి
మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ/సి - ఇ.సి.ఐ.ఎల్ క్రాస్ రోడ్
ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
లక్ష్మీకళ - మూసాపేట్
ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
ASIAN రాధిక ఎ/సి - కాప్రా
ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ప్రతీమ ఎ/సి - కరీంనగర్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మరియు మీ అభిమాన థియేటర్లలో

భ్రమరాంబ 70 ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి

సత్యం ఎ/సి - అమీర్‌పేట్
వైజయంతి ఎ/సి - నాచారం
అలంకార్ ప్రతాప్ - లంగర్‌హౌజ్
మంజు ఎ/సి - సికింద్రాబాద్
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్
విమల్ ఎ/సి - బాలానగర్
స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
అంబ ఎ/సి - మెహిదీపట్నం
ఆరాధన ఎ/సి - తార్నాక
విజేత ఎ/సి - బోరబండ
సంపూర్ణ ఎ/సి - వనస్థలిపురం
సాయిరంగ ఎ/సి - మియాపూర్
ముక్తా ఎ2 రామకృష్ణ 35 - అబిడ్స్
హైటెక్ ఎ/సి - మాదాపూర్
జ్యోతి ఎ/సి - ఆర్.సి పురం
శ్రీదేవి ఎ/సి - చిలకలగూడ
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్
శివశక్తి 70 ఎ/సి - కాప్రా
ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్
శ్రీనివాస 70 ఎ/సి - ఉప్పల్

సంగీత్ ఎ/సి - ఆర్.సి.పురం
కేతేపల్లి : జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత రెండోపెద్ద సాగునీటి ప్రాజెక్టుగా ఉన్న మూసీ రిజర్వాయర్ నీటిమట్టం 639.40అడుగులకు చేరింది. హైదరాబాద్‌తో పాటు ఎగువ మూసీనది పరివాహక ప్రాంతాల్లో రెండు రోజులుగా వర్షాలు విస్తారంగా కురుస్తున్నా వరద నీరు కొద్ది మోతాదులో మాత్రమే ప్రాజెక్టుకు చేరుతుంది. ఎగువ నుంచి కొద్దిపాటి ఇన్‌ఫ్లో మాత్రమే ఉండడం, ప్రాజెక్టు నుంచి ఎడమకాల్వకు 250క్యూసెక్కుల నీరు విడుదలవుతుండడంతో ప్రాజెక్టు నీటిమట్టంలో పెరుగుదల లేకుండాపోయింది. మూసీనది ఎగువన పొంగిపొర్లుతున్నా శనివారం సాయంత్రానికి 540క్యూసెక్కుల వరదనీరు మాత్రమే ప్రాజెక్టులోకి చేరుతుంది. దీంతో శుక్రవారం సాయంత్రం నుంచి శనివారం సాయంత్రం వరకు నీటిమట్టంలో ఏమాత్రం పెరుగుదల లేదు. కొద్దిపాటి నీరు ఎగువనుంచి వస్తుండడంతో ప్రాజెక్టు నీటిమట్టంలో హెచ్చుతగ్గులు లేకుండా నిలకడగా కొనసాగుతుందని ప్రాజెక్టు అధికారులు పేర్కొంటున్నారు.

యూనివర్సిటీ టోర్నమెంట్ క్యాలెండర్ విడుదల

● సెప్టెంబర్ 15 నుంచి పోటీలు ప్రారంభం ● ఎంజీయూ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్

నల్లగొండ విద్య : మహాత్మాగాంధీ యూనివర్సిటీకి సంబంధించిన ఇంటర్ కళాశాల, ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్‌ను విజయవంతం చేయాలని, ఆ దిశగా ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుసేన్ అన్నారు. 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించిన టోర్నమెంట్ క్యాలెండర్‌ను ఆయన అన్నెపర్తిలోని ఎంజీయూ ప్రధాన క్యాంపస్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ క్యాలెండర్ ప్రకారం సెప్టెంబర్ 15 నుంచి టోర్నమెంట్ ప్రారంభమవుతుందని, సెప్టెంబరు 15న స్త్రీ పురుషులకు క్రాస్ కంట్రీ రేస్, 18న మెన్స్‌వాలీబాల్, అక్టోబర్ 6న ఉమెన్స్ వాలీబాల్ పోటీలు ఉంటాయన్నారు. అక్టోబర్ 9, 10తేదీల్లో మెన్స్, ఉమెన్స్ ఖోఖో, 11, 12 తేదీల్లో మెన్స్, ఉమెన్స్‌కు చెస్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా అక్టోబర్ 13, 14 తేదీల్లో ఉమెన్స్ ఖోఖో, నవంబర్ 9, 10 తేదీల్లో పురుషులు, స్త్రీలకు అథ్లెటిక్స్, 11, 12 తేదీల్లో పురుషుల కబడ్డీ పోటీలు, డిసెంబర్ 5, 6 తేదీల్లో కబడ్డీ ఉమెన్స్ పోటీలు జరుగుతాయన్నారు. అదే విధంగా డిసెంబర్ 15న పురుషుల ఫుట్‌బాల్, 18న స్త్రీలకు ఫుట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నామన్నారు. టోర్నమెంట్ సెక్రటరీ డాక్టర్ జి.ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ క్యాలెండర్‌లో పేర్కొన్న టోర్నమెంటులో పాల్గొనే ప్రతి కళాశాల జట్టు రిజిస్ట్రేషన్ ఫీజు ప్రతి ఈవెంటుకు రూ.800 చెల్లించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అదేవిధంగా కళాశాలలకు చెందిన ఒక్కో క్రీడాకారుడు రూ.600 రిజిస్ట్రేషన్ ఫీజు చెల్లించాలని పేర్కొన్నారు. ఈ పోటీల్లో పాల్గొనాలనుకునే క్రీడాకారులందరూ ఆయా కళాశాలల నుంచి పదో తరగతి, ప్రిన్సిపాల్ లెటర్‌తో హాజరు కావాలన్నారు. డిగ్రీ రెండో సంవత్సరం చదివే వారు మొదటి సంవత్సరం మెమోను, చివరి సంవత్సరం చదివేవారు ద్వితీయ సంవత్సరం మెమోను జత పర్చాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఉమేష్‌కుమార్, ప్రిన్సిపాల్ డాక్టర్ అంజిరెడ్డి, సరిత, కళ్యాణి, అల్వాల రవి, శ్యాంసుందర్, పీడీఆర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్‌కు మదర్ థెరిస్సా స్మారక అవార్డు

మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ దోమల రమేష్ మదర్ థెరిస్సా స్మారక అవార్డుకు ఎంపికయ్యారు. ఈ అవార్డును శనివారం హైదరాబాద్‌లోని ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన మదర్ థెరిస్సా స్మారక అవార్డును ఏపీ మాజీ రవాణా శాఖ మంత్రి పి.చంద్రశేఖర్, తెలంగాణ విశ్వవిద్యాలయం మాజీ వీసీ ప్రొఫెసర్ అక్బరుద్దీన్ ఖాన్ నుంచి అవార్డును అందుకున్నారు. కమ్యూనిటీ సాంఘిక సేవల్లో ప్రముఖంగా పాల్గొని సేవలందించినందుకుతెలంగాణ సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఈ అవార్డును ప్రదానం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19 మందికి అవార్డును ప్రదానం చేయగా, అందులో ఎంజీయూనుంచి దోమల రమేష్ ఉన్నారు. అవార్డు అందుకోవడంపై ఎం జీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హు స్సేన్, రిజిస్ట్రార్ ఉమేష్ కుమార్, డాక్టర్ అల్వాల రవి, పీఆర్‌వో కేవీ శశిధర్ అభినందనలు తెలిపారు.



టోర్నమెంట్ క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం



అవార్డు అందుకుంటున్న రమేష్

బతుకమ్మ చీరలు అందించాలి

● వీడియో కాన్ఫరెన్స్‌లో ఎస్‌పి.సింగ్

నల్లగొండ టౌన్ : రాష్ట్రంలో అర్హులైన మహిళలందరికీ వచ్చే నెల బతుకమ్మ చీరల పంపిణీ చేయాలని చీఫ్ సెక్రటరీ ఎస్‌పి.సింగ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి కలెక్టర్, జాయింట్ కలెక్టర్, డీఆర్‌వో, డీఆర్‌డీవోలు, హ్యాండ్‌లూం అండ్ టెక్స్‌టైల్స్ ఏడీలు, డీఎస్‌వోలు, జిల్లా మార్కెటింగ్ అధికారులు, మెప్మా పీడీ, డీటీడబ్ల్యూవో, డీఎండబ్ల్యూవో, మునిసిపల్ కమిషనర్‌తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. వచ్చేనెల 15వరకు ఎంపిక చేసిన గోదాంలకు చీరలు అందజేయడం జరుగుతుందని, వాటిని 17వరకు గ్రామాల్లో ఎంపిక చేసిన ప్రదేశాలకు చేర్చుకోవాలని, వాటిని 18, 19, 20న అర్హులైన మహిళలందరికీ పంపిణీ చేయాలన్నారు. ఆహారభద్రత కార్డు కలిగిన 18ఏళ్లు నిండిన మహిళలు, తెల్లర రేషన్‌కార్డు ఆదారంగా చీరలను పొందవచ్చని, చీరలు తీసుకునేందుకు వచ్చినప్పుడు తప్పనిసరిగా ఆధార్‌కార్డు తమవెంట తీసుకువచ్చి సంబంధిత అధికారికి చూపించి చీరలను తీసుకోవాలన్నారు. అనంతరం హ్యాండ్లూమ్ టెక్స్‌టైల్స్ కమిషనర్ శైలజా రామయ్య మాట్లాడుతూ జిల్లాలో చీరలను భద్ర పర్చేందుకు గోదాములను ఎంపిక చేయడం జరిగిందని, 15వ తేదీ లోపు సంబంధిత గోదాములకు చీరలు అందజేస్తారని, 17న గ్రామస్థాయిలో ఏదైనా ప్రదేశాన్ని ఎంపిక చేసి చీరలను అక్కడికి చేర్చుకోవాలన్నారు.

కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ మాట్లాడుతూ మూడు డివిజన్ కేంద్రాల్లో మూడు గోదాములను ఎంపిక చేసినట్లు, వాటి ద్వారా జిల్లాలోని ఎంపిక చేయబడిన 5లక్షల7వేల852 మంది మహిళలకు చీరలు పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, డీఆర్వో ఖీమ్యా నాయక్, డీఆర్‌డీవో అంజయ్య, డీఎస్‌వో ఉదయ్‌కుమార్, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్ ఏడీ పి.సంజీవరావు, మార్కెటింగ్ ఏడీ అలీం, హౌజింగ్ పీడీ రాజ్‌కుమార్, జిల్లా మైనార్టీ అధికారి వెంకటేశ్వర్లు, మునిసిపల్ కమిషనర్ రాజేంద్ర ప్రసాద్, తహసీల్దార్ వినయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నష్టపరిహారం ఇప్పించేందుకు చర్యలు

నల్లగొండ టౌన్ : డిండి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కింద భూములు కోల్పోయిన నాలుగు గ్రామాల రైతులకు నష్టపరిహారం ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ గౌరవ్ ఉప్పల్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన భూములు కోల్పోయిన చర్లగూడ, నర్సిరెడ్డిగూడెం, శివన్నగూడెం, వెలగపల్లి, తండాల రైతులతో సమావేశంలో ఆయన మాట్లాడారు. జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఓ కమిటీని ఏర్పాటు చేసి ఒక్కో గ్రామంలో ఒక రోజు సమావేశం ఏర్పాటుచేసి గ్రామస్థులతో చర్చించడం జరిగిందన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ సి. నారాయణరెడ్డి, డీఆర్వో ఖీమ్యా నాయక్, సంబంధిత ప్రాజెక్టు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నసాగర్ బాధితుల తరహాలోనే పరిహారం చెల్లించాలి



ధర్నా చేస్తున్న బాధితులు

నల్లగొండ టౌన్ : మల్లన్నసాగర్ భూ నిర్వాసితులకు ఏ విధంగానైతే పరిహారం చెల్లిస్తున్నారో అదే మాదిరిగా తమకు తగిన నష్టపరిహారం చెల్లించాలని మర్రిగూడెం మండలం శివన్నగూడెం భూ నిర్వాసితులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం రాత్రి రిజర్వాయర్ ముంపు గ్రామాలైన నర్సిరెడ్డిగూడెం, శివన్నగూడెం గ్రామస్తులు కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు ముంపు బాధితులు మాట్లాడుతూ శివన్నగూడెం రిజర్వాయర్ ద్వారా తాము పూర్తిగా ముంపునకు గురవుతున్నామన్నారు. భూములు నష్టపోతున్న రైతులకు సరైన నష్టపరిహారం చెల్లించకుండానే అధికారులు, కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించటం సరికాదన్నారు. గ్రామ పరిసర ప్రాంతాల్లో భూముల విలువ విపరీతంగా పెరిగినప్పటికినీ పెరిగిన భూ విలువలను అధికారులు పరిగణనలోకి తీసుకోవడం లేదన్నారు.

రిజర్వాయర్ ఏర్పాటు ద్వారా నిర్వాసితులు ప్రభుత్వం చెల్లించే డబ్బులతో కనీస భూమి కూడా కొనే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికైనా మండలంలోని భూ విలువలను పరిగణనలోకి తీసుకుని నిర్వాసితులకు ఎకరాకు రూ. 15లక్షల చొప్పున కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అవసరమైతే రిజర్వాయర్ పనులను అడ్డుకునేందుకు సైతం సిద్ధంగా ఉన్నామన్నారు. అనంతరం కలెక్టర్ డాక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు వినతి పత్రం సమర్పించగా, నిర్వాసితుల సమస్యలను ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్లి తగిన నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాలకు చెందిన రైతులు, నాయకులు మునగాల నారాయణ రావు, అనంతరాజుగౌడ్, వడ్డె లింగయ్య, మాదగోని బుచ్చాలు, మారపాకల శేఖర్ రెడ్డి, అయితగోని వెంకటయ్య, మారపాకల బుచ్చిరెడ్డి, జితేందర్‌రెడ్డి, కిరణ్‌రెడ్డి, చాప లింగస్వామి, బండి రాములు, చంద్రయ్య, కొత్త పాండయ్య, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ టీచర్ల, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

హాలియా: కేజీబీవీ టీచర్ల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని టీఎస్‌యూటీఎఫ్ జిల్లా కోశాధికారి వెంకటేశం డిమాండ్ చేశారు. శనివారం హాలియాలో ఈనెల 28వ తేదీన జిల్లా కలెక్టరేట్ల ముందు కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని, 10వ పీఆర్‌సీ అమలు చేయాలని అన్నారు. హెల్త్‌కార్డులు, వేసవి సెలవుల వేతనాన్ని చెల్లించాలని కోరారు. 28న జరిగే ధర్నా కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆదిమళ్ల శ్రీనివాస్, వీరాసింగ్, ప్రశాంత్‌కుమార్, కృష్ణమూర్తి, మధుసూదన్, చంద్రయ్య, శ్రీశైలం, వెంకన్న, అమతయ్య, దుర్గానాయక్, భాస్కర్, వెంకటేశ్వర్లు, రవి పాల్గొన్నారు.

ఆనవాళ్లు కోల్పోతున్న డిస్ట్రిబ్యూటరీలు



కంపచెట్లతో మూసుకున్న 8ఆర్ కాలువ

పెద్దవూర: మండల పరిధిలోని ఎఎమ్మార్పీ డిస్ట్రిబ్యూటరీ కాలువలు, వాటి మైనర్లు కంచెట్లతో నిండి పూర్తిగా కనిపించకుండా ఆనవాళ్లు కోల్పోతున్నాయి. దాంతో రైతు పంటలపంటలకు నీరందడం ప్రశ్నార్థకంగా మారింది. మండల పరిధిలో ఉన్నటు వంటి డిస్ట్రిబ్యూటరీలు 8, 9, 10, 11, 14, 15కాలువలు పూర్తిగా కంపచెట్లతో నిండి ఉన్నాయి. దీనికి తోడు కాలువల నిండా జమ్మూ, పిచ్చి మొక్కలు నిండి దర్శనమిస్తున్నాయి. కాలువలు తీసినపట్టినుంచి ఇప్పటి వరకు ఎటువంటి మరమత్తులు, పిచ్చి మొక్కలు తొలగించిన దాఖలాలు లేవు. 14,15 డిస్ట్రిబ్యూటరీ కాలువపై గల 8ఆర్ పూర్తిగా కంపచెట్లతో నిండి పోయింది. కాలువలకు ఇరువైపులా ఉన్న దారి పూర్తిగా కంపచెట్లతో నిండింది. దాంతో అక్కడ నుండి వెళ్లాలంటే భయంకరంగా తయారైంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కాలువ ల్లోని పిచ్చి మొక్కలు, కంపచెట్లు తొలగించేందుకు చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

కంపచెట్లు తొలగించాలి

ఏఎమ్మార్పీ కాలువలు పూర్తిగా కంపచెట్లతో నిండి ఉన్నాయి. వాటికి తోడు పిచ్చిమొక్కలు ఉన్నాయి. ఎప్పుడైనా సాగర్ కాలువలకు నీళ్ల వచ్చి నట్లైతే పొలాలకు పారడం ఇబ్బంది కరమే. కాలువల వెంట ఉన్న దారులు పూర్తిగా కంపచెట్లతో మూసుకుపోయాయి. కాలువలలో కంపచెట్లు తొలగించాలి

-పి.రాంరెడ్డి, రైతు

బేషరతుగా క్షమాపణలు చెప్పాల్సిందే..

టీఆర్ఎస్ సాగర్ నియోజకవర్గ ఇన్‌చార్జి నర్సింహయ్య



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహయ్య

త్రిపురారం: సాగర్ నియోజక వర్గం కాంగ్రెస్ దౌర్జన్యాలకు పుట్టినిళ్లు మెట్టినిళ్లని సాగర్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి నోముల నర్సింహయ్య ఆరోపించారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఎస్సీ రుణాల విషయంలో మండల ఎంపీపీని బూతులు తిట్టడంతో పాటు ఆమె భర్త అయిన దూళిపాల రాంచంద్రయ్యను త్రిపురారం సర్పంచ్ భర్త ఆలంపల్లి జాన య్య కొంత మందితో కలిసి బజారులో గుంజుకుపోవడం సరైన చర్య కాదన్నారు. సమస్య ఉంటే పరిష్కరించుకోవాలని అనుచితంగా ప్రవ ర్తించడం ఎంత వరకు సబబని ప్రశ్నించారు. తప్పు చేసినందుకు బేషరతుగా క్షమాణలు చెప్పాల్సిందేనని లేకపోతే చూస్తూ ఊరుకోబోమని నర్సింహయ్య హెచ్చరించారు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు భరత్‌రెడ్డి, ధన్‌సింగ్, నరేందర్, పెద్దబోయిన శ్రీనివాస్‌యాదవ్, అనంతరెడ్డి, సుధాకర్ రెడ్డి, భగవాన్‌రెడ్డి, జంగిలి శ్రీనివాస్‌యాదవ్ సర్పంచులు, ఎంపీటీలు పాల్గొన్నారు.

దూషించిన వారిపై కేసు నమోదు చేయాలి

దళిత సంఘాలు



సమావేశంలో మాట్లాడుతున్న దళిత సంఘాల నాయకులు

త్రిపురారం: ఎస్సీ రుణాల్లో అక్రమాల గురించి మాట్లాడేందుకు లబ్దిదారులతో కలిసి వెళ్లగా కులం పేరుతో దూషించి నీ అంతు చూస్తానని బెదిరించిన ఎంపీపీ భర్త దూళిపాల రాంచంద్రయ్యపై కేసు నమోదు చేయాలని ఆలంపల్లి జానయ్య డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో దళిత సంఘాలతో కలిసి శుక్రవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు ఎస్‌సీ రుణాలను పక్కదోవ పట్టించడమే కాకుండా అధికార పార్టీ ఎంపీపీ నన్నేం చేయలేరు అనే ధీమాతో దుర్భాషలాడిన రాంచంద్రయ్యపై పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశాం అన్నారు. ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయకపోతే దళిత సంఘాలతో కలిసి ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ పడిశల బుచ్చయ్య, మాల మహనాడు జిల్లా కార్యదర్శి డాలు నర్సింహ, మండల అధ్యక్షుడు రామకృష్ణ, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి బైరం కృష్ణ, మండల యూత్ అధ్యక్షుడు చిలుముల శ్రీను, టీఎస్ ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షుడు సోమయ్య, జిల్లా ఎస్‌సీ సెల్ కార్యదర్శి అవిరెండ్ల సైదులు, నాయకులు గాదె పాక నాగయ్య, పడిశల శంకర్, సత్యం, లక్ష్మణ్, తిరుపతయ్య పాల్గొన్నారు.

ఎంఆర్ టీకాలను తప్పక వేయించాలి

నాగార్జునసాగర్: ఈ నెల 17నుంచి ప్రాంభమైన ఎంఆర్ టీకాల పంపిణీ కార్యక్రమం శనివారంతో సాగర్ హిల్‌కాలనీ, ఫైలాన్ కాలనీలల్లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ముగిసిందని ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ హరికృష్ణ తెలిపారు. 9 నెలల నుంచి 15 సంవత్సరాల వయస్సు గల పిల్లలందరికీ ఈ టీకాలు వేశామని ఒక వేళ టీకాలు వేసే రోజు పాఠశాలలకు హాజరుకాని విద్యార్థులు ఎవరైన ఉంటే సోమవారం, మంగళవారాల్లో తప్పక వేయించాలని కోరారు. సోమవారం హిల్‌కాలనీ అంగన్‌వాడీ కేంద్రాల్లో ఏఎనర్‌ఎం జేవి.విజయలక్ష్మి వేస్తారని వివరాలరు హిల్‌కాలనీ వారు 9640991010 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అలాగే మంగళవారం ఫైలాన్ కాలనీలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేస్తారని వివరాలకు స్థానిక ఏఎన్ఎం గంగాబాయి నంబర్ 944146474నంబర్‌ను సంప్రదించాల్సిందిగా కోరారు.

గుర్రంపోడు: ప్రతి విద్యార్థి తట్టు, రుబెల్లా టీకాలు వేయించుకోవాలని ఎంఈఓ నోముల యాదగిరి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాల, నవోదయ పాఠశాలలో విద్యార్థులకు రుబెల్లా టీకాలు వేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులకు టీకాలు వేసే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు షేక్ సయ్యద్‌మియా, చంద్రశేఖర్‌రెడ్డి, ఏఎన్ఎంలు విమల, ఇందిరా, ఆశావర్కర్లు పద్మ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్

త్రిపురారం: మండలంలోని దుగ్గేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జరిగిన చ స్కూల్ గేమ్స్ ఆఫ్ పెడరేషన్‌లో వాలీబాల్ అండర్ -14 విభాగంలో లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్ విద్యార్థులు ప్రథమ స్థానం లో నిలిచారు. కబడ్డీ అండర్ -17 విభాగంలో శశికుమార్ డివిజన్‌స్థాయి జట్టుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రిన్సిపాల్ కందిమళ్ల దామోదర్, కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకట్ రెడ్డి, పీఈ టీ కటకం మల్లిఖార్జున్, ఉపాధ్యాయులు మహేష్, వెంకట్, అహ్మద్, యామిని, క్రాంతి అభినందించారు.

ఘనంగా మదర్ థెరిస్సా జయంతి

నిడమనూరు: ప్రమఖ సంఘ సేవకురాలు మదర్ థెరిస్సా జయంతిని శనివారం మండలంలో లయన్స్ క్లబ్ ఆఫ్ నిడమనూరు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ చేశారు. అనంతరం ఆస్పత్రి నర్సులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ దాసరి నర్సింహ, క్లబ్ అధ్యక్షుడు శింగిరికొండ కిషన్, డీసీలు పాంపాటి శ్రీనివాసులు, అంకతి సత్యం, ప్రధాన కార్యదర్శి ముంగి శివమారయ్య, వైద్యాధికారి డాక్టర్ గీతావాణి, వెంకటరమణ పాల్గొన్నారు.

‘టీఆర్ఎస్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు’

హాలియా: ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా దేశంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలనలో ఉండి చేసింది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొంది నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు.

గ్యాస్ సమాచారం

టమాట: 50, వంకాయ: 30, పచ్చి మిచ్చి 70, బెండకాయ 30, దొండకాయ, 25, దోసకాయ 15, గోకర 35 అలుగడ్డ 35, చామగడ్డ 35 ఉల్లిగడ్డ 15, కీరా 40, క్యారెట్ 70, బీట్‌రూట్ 40.

-హాలియా

గ్యాస్ సమాచారం

వివేకానంద గ్యాస్‌ఏజెన్సీ (హాలియా)
ఫోన్ నెంబర్: 08680 278999
ఆగస్టు 15వరకు బుక్ చేసుకున్న వారికి సరఫరా చేస్తారు.

సినిమాలు

అచ్చిరెడ్డి: నేనే రాజు నేనే మంత్రి

ఘనంగా బి.పి. మండల్ జయంతి



మండల్ చిత్రపటంవద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

హాలియా: బిందేశ్వర్ ప్రసాద్ మండల్ 99వ జయంతిని బి.సి. సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం హాలియాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు జవ్వాజి వెంకటేశం మాట్లాడుతూ మండల్ కమిషన్ రిపోర్టును యధాతథంగా అమలు చేయకపోవడం, బీసీలపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరని తెలియజేస్తుందన్నారు. బీసీలకు ప్రభుత్వ ఉద్యోగాల్లో, ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు చేయాల్సి ఉందని, బడ్జెట్‌లో బీసీలకు దామాషా పద్ధతిలో వాటా కల్పించాలన్నారు. కార్యక్రమంలో చెరుపల్లి ముత్యాలు, జూపల్లి శ్రీనివాస్, అవుతా సైదులు, కొంగరి రవి, గడ్డం రమణయ్య, పొదిల కృష్ణ, నరందాసు అంజయ్య, కంచర్ల వెంకన్న, పొదిల వెంకన్న, గడ్డం కృష్ణ, శ్రీనివాసాచారి, వెంకటాచారి, కుకడాల చెన్న కృష్ణ, మంగయ్య, సైదులు, హరిబాబు, శంకర్ పాల్గొన్నారు.

వసతిగృహాల వార్డెన్లు స్థానికంగా ఉండాలి: ఏఐఎస్‌ఎఫ్

నాంపల్లి: ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల వార్డెన్‌లు స్థానికంగా ఉండాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముది గొండ మురళీకృష్ణ డిమాండ్ చేశారు. శనివారం ఏఐఎస్‌ఎఫ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలోని ఎస్సీ బాలుర, బీసీ బాలుర వస తిగృహాలను సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వార్డెన్లు స్థానికంగా లేనందువల్ల వసతిగృహాల్లో సమస్యలు పరి ష్కారానికి నోచుకోవడంలేదన్నారు. తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు లేకపోవడంవల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఎఫ్ నాయకులు కిరణ్, మల్లేష్, శ్రవణ్, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



చండూరులో పూజలు చేస్తున్న భక్తులు

నాంపల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలో శుక్రవారం నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారం భమయ్యాయి. మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్, శ్రీ భక్త మార్కెండేయ ఆలయంలో, స్నేహపురి కాలనీ, ఎస్సీ కాలనీ, ముదిరాజ్ కాలనీ, అంబేద్కర్ చౌరస్తాలతోపాటు మండల పరి ధిలోని వివిధ గ్రామాల్లో బొజ్జ గణపయ్యలను ప్రతిష్ఠించి ఘ నంగా పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలను పురస్క రించుని మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ ఏడాది వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలతో విరాజిల్లాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

చండూరు: వినాయక చవితి ఉత్సవాలను శుక్రవారం మం డలంలో ఘనంగా ప్రారంభించారు. మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని గ్రామాల్లో వాడవాడలా వినాయకులను ప్రతిష్టించి ప్రత్యేక పూజలను నిర్వహించారు. వర్షాలు బాగా కురువాలని, ప్రజలంతా శాంతియుతంగా, క్షేమంగా ఉండాలని కోరుతూ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కోమటి వీరేశం రెండో వార్డులో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ తోకలి వెంక న్న, సర్పంచ్ కలిమి కొండ పారిజాతా జనార్దన్, బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ మంచుకొండ రామూర్తి, వాణిజ్య సెల్ జిల్లాకో కన్వీనర్ సముద్రాల వెంకన్న, మండల అధ్యక్ష, కార్యద ర్శులు రావిరాల శ్రీనివాసులు, అన్నెపర్తి యాదగిరి, రాము, వార్డు సభ్యులు తిరందాసు సుధా శ్రీనివాసులు, కల్లెట్ల శంక రయ్య, కల్లెట్ల శ్రీకాంత్, ఐతరాజు మల్లేష్, రాపోలు జగదీశ్, పన్నాల లింగయ్య యాదవ్, ఏలె శ్రీను, శంకర్, తిరందాసు నందు, భూతరాజు శ్రీహరి పాల్గొన్నారు.

మర్రిగూడ: వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా మండల కేంద్రంలో వినాయక విగ్రహాలను భక్తులు ఘనంగా నెలకొల్పారు. శనివారం మర్రిగూడ యూత్ వెల్ఫర్ అసోసియే షన్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మేతరి యాదయ్య, పొను గోటి విజయరామారావు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: మండలంలో శుక్రవారం వినాయక చవితి పర్వదిన వేడుకలను కన్నులపండుగగా ప్రారంభించారు. ప్రత్యే కంగా ఏర్పాటు చేసిన మండపాల్లో వేదపండితుల మంత్రో చ్చరణల నడుమ వినాయక విగ్రహలను ప్రతిష్టించారు. గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికప్రజా ప్రతినిధులు, వివిధపార్టీల నాయకు లు, యువజన, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



నాంపల్లిలో..



మునుగోడులో..

ఇంటర్వ్యూ



ఎంఆర్ వాక్సిన్‌ను

తప్పక వేయించాలి

డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, మండల వైద్యాధికారి

ఆంధ్రజ్యోతి: ఎంఆర్ (మీజిల్స్, రుబె ల్లా) వాక్సిన్ ముఖ్య ఉద్దేశం ఏమిటి?

డాక్టర్: రెండు వ్యాధులను నివారించేం దుకు ఎంఆర్ వాక్సిన్‌ను తయారు చేశారు.

ఆంధ్రజ్యోతి: దీంతో ఏఏ వ్యాధులను నుంచి కాపాడవచ్చును?

డాక్టర్: ఈ వాక్సిన్‌తో శ్వాసకోశ వ్యాధు లను, తట్టు (అమ్మవారు)ను నివారించ వచ్చును.

ఆంధ్రజ్యోతి: ఈ వాక్సిన్‌ను ఎవరికి వేయించాలి?

డాక్టర్: ఈ వాక్సిన్‌ను 9 నెలల నుంచి 15 సంవత్సరాలోపు చిన్నారులందరికి వేయిం చాలి.

ఆంధ్రజ్యోతి: మండలంలో ఎంత మంది చిన్నారులను గుర్తించారు? ఇప్పటి వరకు ఎంత మందికి వేశారు?

డాక్టర్: మండలంలో మొత్తం 12,974 పిల్లలకు వాక్సిన్ వేయాలని టార్గెట్‌గా తీసు కన్నాం. ఇప్పటి వరకు 6 వేల మంది చిన్నా రుల వరకు వేశాం. ఈ నెల చివరి వరకు మిగతా వారికి వేసేందుకు కృషి చేస్తున్నాం.

ఆంధ్రజ్యోతి: వాక్సిన్ వేయించుకునే వారు ఎటువంటి జాగ్రత్తలు పాటించాలి?

డాక్టర్: వాక్సిన్ వేయించే ముందు ఏదైనా ఆహారాన్ని ఇవ్వాలి. వాక్సిన్ ఇచ్చాక 30 నిముషాల పాటు పర్యవేక్షణలో ఉం చుతాం. దీర్ఘకాలిక వ్యాధులు, గుండె జబ్బు లున్న వారకి వాక్సిన్‌ను వేయించకూడదు.

ఆంధ్రజ్యోతి: వాక్సిన్‌లు ప్రైవేటు ఆసుపత్రిలో దొరుకుతుందా?

డాక్టర్: ప్రైవేటు ఆసుపత్రుల్లో దొరుకు తుంది. ఒక్క వాక్సిన్‌కు రూ. 3 వేల వరకు ఉంటుంది.

- చండూరు

'డెవలప్‌మెంట్ చార్జీల పేరిట బాదుడేంది'

చండూరు: విద్యుత్‌శాఖ అధికారులు డెవలప్‌మెంట్ చార్జీల పేరి ట ఇష్టమొచ్చినట్లు బిల్లులు వసూలు చేస్తున్నారని టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి కట్ట భిక్షం ఆరోపించారు. శనివారం చండూరులో ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం చేసే ప్రకటనలకు, వసూలు చేస్తున్న తీరుకు ఏ మాత్రం సంబంధం లేదన్నారు. ప్రభు త్వం 24 గంటల కరెంటు ఇస్తున్నామని చెప్పి రైతుల మోటార్ల, స్టార్టర్లను కాలి పోయేటట్లు చేస్తున్నారని, దీంతో రైతులను తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. డెవలప్‌మెంట్ పేరిట ఇంటింటికీ రూ. వేలు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. విద్యుత్ ఛార్జీల విషయంలో ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, లేనియెడల టీడీపీ అధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనా చర్యలను చేపడతామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు ఎర్రజెల్ల లింగయ్య, పట్టణ అధ్యక్షుడు బోడ వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే రాక నేడు

మునుగోడు: మునుగోడు మండలంలో ఆదివారం ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పర్యటిస్తున్నట్లు టీఆర్‌ఎస్ మండల అధ్యక్షు డు బొడ్డు నర్సింహ తెలిపారు. మండలంలోని ఊకొండి, కొంపల్లి, చీకటిమామిడి, వెల్మకన్నె గ్రామాల్లో నూతనంగా నిర్మించే గ్రామ పంచాయతీ భవనాలు, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేయనున్నట్లు ఆయన తెలిపారు.

అంతపేట వీఆర్‌ఏ మృతి

మర్రిగూడ: మండలంలోని అంతంపేట గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ అధికారి సొప్పరి మారయ్య (75) అనారోగ్యంతో శనివారం మృతి చెందారు. ఆయన మృతికి తహసీల్దార్ బీఆర్ అంబేద్కర్ సంతాపం వ్యక్తం చేసి, దహన సంస్కారాల కోసం రూ. 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామ సర్పంచ్ రాచమళ్ళ రవిందర్‌రెడ్డి, హనుమంతు పలువురు సంతాపం ప్రకటించారు.

బాలల హక్కుల పరిరక్షణకు కృషి చేయాలి

● పొనుగోటి అంజన్‌రావు

మర్రిగూడ: బాలల హక్కుల పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బాలల హక్కుల రాష్ట్ర పరిరక్షణ డైరెక్టర్ పొను గోటి అంజన్‌రావు అన్నారు. శని వారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం, తల్లిదండ్రుల సంస్కా ర పాదపూజ సభకు ముఖ్య అతి థిగా హాజరై మాట్లాడారు. తల్లి దండ్రులను పూజించాలని, తల్లి దండ్రులను ఒంటరిగా ఉంచకుం డా తమతోపాటు వారిని ఉంచుకోవాలని అన్నారు. అంత కు ముందు తల్లిదండ్రుల సంస్కార పాదపూజ సభలో భాగంగా పూర్వ విద్యార్థులు తమ తల్లిదండ్రులకు పాదపూ జ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పాఠశాలలో విద్యను అభ్యసి స్తున్న విద్యార్థులకు బైడింగ్ భవనాన్ని, డిజిటల్ ద్వారా విద్యా బోధనలు చేయడానికి స్కీన్‌ను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ మాస నీలిమా చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు భిక్షమ య్య, ఎంఈవో సుధాకర్, రవికుమార్, రమేష్ గురూజీ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంజన్ రావు

మండలాన్ని ప్రజాప్రతినిధులే ప్రకటింపజేయాలి: రమేష్

చండూరు: గట్టుప్పల మండలాన్ని ప్రకటింపచేసే బాధ్యత ఇక్కడి ప్రజాప్రతినిధులే తీసుకోవాలని తెరటుపల్లి గ్రామానికి చెందిన మండల సాధన కమిటీ నాయకులు తోకలి రమేష్ అన్నారు శనివారం జరిగిన 320వ రోజు దీక్షా శిబిరంలో ఆయన మాట్లాడారు. ఇక్కడి ప్రజాప్రతినిధులే స్వయంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి మండలాన్ని ప్రక టింపచేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కా ర్యక్రమానికి మండల సాధన కమిటీ కన్వీనర్ ఇడెం కైలాసం అధ్యక్షత వహించగా కార్యక్రమంలో మోదుగు బాల్‌రెడ్డి, భీమగాని మల్లేశం, బీపీఎల్ గౌడ్, సీహెచ్ కృష్ణ, టీఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు భీమగాని యాదయ్య, నామని బుచ్చయ్య, చెరుపల్లి సత్తయ్య, కోటయ్య, దోర్నాల నర్సింహ, భగవంత్‌రెడ్డి, రమేష్‌నేత పాల్గొన్నారు.

కూరగాయలు

కిలోకు

మునుగోడు : దోస రూ.30, బెండ 20, కాకర 50, బీర 36, ఆలుగడ్డ 15, దొండ 20, వంకాయ 40, గోకరకాయ 30, చిక్కుడు 30, టమాట 50, పచ్చిమిర్చి 45, క్యాబేజీ 10, క్యారెట్ 20, సోరకాయ 20, బీన్స్ 40, కీరా 30, మునగ 15

గ్యాస్ సమాచారం

(మునుగోడు)

విజయలక్ష్మి భారత్ గ్యాస్ ఏజెన్సీలో బుక్ చేసుకున్న మూడు రోజుల్లో గ్యాస్ వస్తుంది. ఆన్‌లైన్ ఫోన్ నెంబర్. 08681 237858, 94401 56789

సమాచార హక్కు వికాస సమితి కార్యవర్గం ఎన్నిక

నార్కట్‌పల్లి: మండలంలోని అమ్మనబోలులో సమాచార హక్కు వికాస సమితి నూతన గ్రామశాఖను శనివారం ప్రకటించారు. అధ్యక్షుడిగా పోచం వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా పండు ప్రకాశ్, ప్రధాన కార్యదర్శిగా గిన్నెల శివ ప్రసాద్, కార్యదర్శిగా లగ్గాల మహేశ్, కార్యవర్గ సభ్యులుగా లగ్గాల మల్లేశ్, కట్టంగూర్ శివ , గణేశ్, ముజాయిద్, మునీఫ్, గిన్నెల రవి, పరమేశ్, బద్దం మల్లారెడ్డి, భోగ శివ ప్రసాద్, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొడిగె భరత్‌గౌడ్, నియోజకవర్గ గౌరవాధ్యక్షుడు కొమ్ము యాదగిరిలు పాల్గొన్నారు.

ఘనంగా వినాయక చవితి వేడుకలు


నకిరేకల్‌లో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం


కేతేపల్లిలో..


కట్టంగూరులో..

నకిరేకల్: వినాయక చవితి పర్వదినాన్ని శుక్రవారం భక్తులు ఘనంగా జరుపుకున్నారు. పలు వీధులలో అందంగా అలంకరించిన మండపాలలో గణనాధులు పూజలు అందుకుంటున్నారు. పట్టణంలోని పన్నాలగూడెంలో ఎమ్మెల్యే వేముల వీరేశం, శివాజీనగర్‌లో మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్యలు పూజలు చేశారు.

నార్కట్‌పల్లి: వినాయక నవరాత్రి ఉత్సవాలు మండలంలో ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ప్రారంభమయ్యాయి. పలు సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వాడవాడలా గణేషుని మంటపాలు వెలిశాయి. చెర్వుగట్టు గ్రామ పంచాయతీ పరిధిలోని గుమ్మళ్లబావి లో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఎంపీపీ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ పెద్దిరెడ్డి నారాయణరెడ్డి, వార్డుసభ్యులు వంపు శివ , బండమీది లింగస్వామి, కమ్మంపాటి వెంకటయ్య, బాలెం బిక్షం, గౌరీదేవీ శంకర్, దాసోజు కేశులు పాల్గొన్నారు. మండలంలోని చెర్వుగట్టు, గోపలాయపల్లి క్షేత్రాల్లో కూడా గణేశ్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. చెర్వుగట్టు క్షేత్రంలో ఈవో సైకం అంజనారెడ్డి తన సిబ్బందితో కలిసి ప్రత్యేక పూజలు చేశారు.

శాలిగౌరారం: మండలంలో వినాయక చవితి పర్వదినాన్ని ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో 155గణపతి విగ్రహాలను ప్రతిష్టించినట్లు ఎస్ఐ శ్రీరాముల అయోధ్య తెలిపారు. కార్యక్రమంలో విగ్రహదాతలు తాందారి మల్లయ్య, అంజమ్మ దంపతులు, గౌరవ అధ్యక్షులు గుండా శివశంకర్, అధ్యక్షులు తాందారి శ్రీకాంత్, టి.వెంకటేష్, ఉపేందర్, కంది వెంకన్న, అనుముల నాగరాజు, గుండా శివరాజ్, టి.శ్రీధర్, నడిగోటి సాయి, టి.మహేష్, హరీష్ తదతరులు పాల్గొన్నారు.

కట్టంగూర్: మండలంలో వినాయకచవితి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో మిట్టపల్లి శివ, చెవుగోని జనార్ధన్, దార బిక్షం, చెవుగోని సైదులు, బొజ్జ శ్రీను, చెవుగోని రవీందర్, ముక్కామల శ్రీను, అంతటి రాము, మధు, మనోహర్, నర్సింహ్మా, వెంకన్న, అంజిబాబు, విజయ్, తదితరులు ఉన్నారు.

కేతేపల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో శుక్రవారం వినాయక చవితి పండగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. కార్యక్రమాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యువజన, మహిళా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మల్ల బాలకృష్ణకు ఎమ్మెల్యే పరామర్శ


బాలకృష్ణను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

నార్కట్‌పల్లి: మాతృవియోగం పొందిన మండలంలోని చెర్వుగట్టుకు చెందిన టీఆర్ఎస్ నాయకుడు మల్ల బాలకృష్ణను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు శనివారం పరామర్శించారు. ఎంఎల్ఏ వెంట ఎంపీపీ రేగట్టె మల్లిఖార్జున్‌రెడ్డి శోభ దంపతులు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సట్టు సత్తయ్య, నాయకులు కమ్మంపాటి వెంకటయ్య, మేక వెంకట్‌రెడ్డి, గడ్డం పశుపతి, చెర్కుపల్లి రామలింగం తదితరులు ఉన్నారు.

బైండోవర్

కట్టంగూర్:మండలంలోని వివిధ గ్రామాల్లో బెల్టు షాపుల్లో మద్యం విక్రయిస్తున్న 47 మంది మద్యం అమ్మకం దారులను కట్టంగూర్‌లోని తహసీల్దార్ కార్యాలయంలో శనివారం పోలీసులు బైండోవర్ చేశారు. వచ్చే నెల 5వ తారీఖు వరకు బెల్టు షాపులలో మద్యం విక్రయించినట్లయితే రూ.లక్ష జరిమానా విధించనున్నట్లు అధికారులు తెలిపారు.

మూసీ నీటి అక్రమ విడుదలను నిలువరించాలి

కేతేపల్లి: వినాయక విగ్రహాలు, బుతకమ్మల నిమజ్జనం పేరిట అక్రమంగా మూసీ నీటిని ప్రాజెక్టు ఎడమ కాల్వకు విడుదల చేస్తున్న నీటిని నిలువరించాలని కోరుతూ కేతేపల్లి జడ్పీటీసీ జటంగి లక్ష్మమ్మ జేసీ నారాయణరెడ్డికి విన్నవించారు. ఈ మేరకు నల్లగొండలో జేసీని కలిసి వినతి పత్రం అందజేశారు. రెండు జిల్లాల పరిధిలో గల ఆయకట్టుకు నీరందించే మూసీ ప్రాజెక్టు నీటిని మంత్రి జగదీష్ రెడ్డి కేవలం సూర్యాపేట జిల్లాకు మాత్రమే తీసుకెళ్ళడం అన్యాయమని వినతిపత్రంలో పేర్కొన్నారు. జిల్లా అధికారులు స్పందించి ప్రాజెక్టు 645అడుగుల పూర్తి స్థాయి నీటినిల్వ సామర్ధ్యానికి చేరే వరకూ నీటి విడుదల లేకుండా చూడాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో డీసీసీ నాయకుడు జటంగి వెంకటనర్సయ్యయాదవ్, కాంగ్రెస్ నాయకుడు అలుగుబెల్లి మహేందర్‌రెడ్డిలు ఉన్నారు.

గచ్చుగురు చెరువును పరిశీలించిన ప్రజాప్రతినిధులు అధికారులు

కట్టంగూర్: వినాయక నిమజ్జనానికి ప్రత్యామ్నాయ ఏర్పాట్లలో భాగంగా మండలంలోని దుగినెల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గచ్చు గురు చెర్వును బీజేపీ నాయకులు నల్లగొండ వినాయక ఉత్సవ సమితి సభ్యులు, అధికారులు శుక్రవారం పరిశీలించారు. ఈ సంధర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ సాగర్‌జలాశయం అడుగంటడం వలన 14వ మైలు రాయి వద్ద నీటి మట్టం లేకపోవడంతో నల్లగొండకు సమీపంలో ఉన్న గచ్చు గురు చెర్వును నిమజ్జనానికి ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేశారని అన్నారు. ఈయన వెంట నల్లగొండ డీఎస్పీ సుధాకర్, ఆర్డీవో వెంకటాచారి, ఉత్సవ కమిటీ అధ్యక్షుడు బండారు ప్రసాద్, నూకల వెంకటనారాయణరెడ్డి, పోతెపాక సాంబయ్య, మాదగోని శ్రీనివాస్‌గౌడ్, మండల వెంకన్న, ముర్తు బిక్షపతి తదితరులు ఉన్నారు.


గచ్చుగురు చెర్వును పరిశీలిస్తున్న దృశ్యం

నిండిన శాలిగౌరారం ప్రాజెక్టు-ఆనందంలో ఆయకట్టు రైతులు

శాలిగౌరారం: జిల్లాలో మధ్యతరహా ప్రాజెక్టుల్లో ఒకటైన శాలిగౌరారం ప్రాజెక్టు పూర్తి స్థాయిలో నిండి జలకళను సంతరించుకుంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 21అడుగులకుగాను శనివారం సాయంత్రానికి 21అడుగులకు చేరుకుని కుడి, ఎడమల గల అలుగుల ద్వారా బయటకు ప్రవహిస్తుంది. గత నెలలో కూడ 211డుగులకు చేరడంతో ఖరీఫ్‌కు సాగునీటిని విడుదల చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు మూసీ నది పల్లివాడ ఆనకట్ట నుంచి శాలిగౌరారం ప్రాజెక్టులోకి నీరు భారీగా వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు పూర్తిగా అలుగు పోస్తుండడంతో గండికుంట, అడ్లూరు చెరువులు సైతం అలుగు పారుతున్నాయి. ప్రాజెక్టు నిండడం పట్ల ఆయకట్టు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


అలుగుపోస్తున్న శాలిగౌరారం ప్రాజెక్టు

రాయపురంలో ఉచిత వైద్యశిబిరం

కేతేపల్లి: మండలంలోని ఇనుపాముల ఆవాస గ్రామం రాయపురంలో నకిరేకల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత షుగర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో షుగర్, బీపీలతో బాధపడుతున్న 110మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. హైదరాబాద్‌కు చెందిన ఆస్టోరియన్ ఫార్మసీ వారు రూ.25వేల విలువైన మందులను ఉచితంగా అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షకార్యదర్శులు యల్లపరెడ్డి యాదగిరిరెడ్డి, ఎస్.వెంకటేశ్వరరావు, సాగర్‌రెడ్డి, డి.సత్యనారాయణ, కె.లక్ష్మీనారాయణరెడ్డి, యానాల మోహన్‌రెడ్డి, వీరబ్రహ్మం, ఎన్.రామ్మోహన్‌రావు, బి.కృష్ణమూర్తి, జి.వెంకటరెడ్డి, పి.రాములు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బొజ్జ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

ముస్లింలను మభ్యపెడుతున్న టీఆర్ఎస్

చిట్యాల: ముస్లింలకు 12శాతం రిజర్వేషన్ అమలు కాదని తెలిసి హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి వారిని మభ్య పెడుతున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. శనివారం చిట్యాలలో జరిగిన కాంగ్రెస్ మైనార్టీ సెల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ హయాంలోనే ముస్లింల అభివృద్ధి జరిగిందన్నారు. ఈసందర్భంగా మైనార్టీ సెల్ మండల, పట్టణ కమిటీలను ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎండి మోబిల్, ఉపాధ్యక్షుడిగా షరీఫ్, పట్టణ అధ్యక్షుడిగా సాదిక్ ఎన్నికయ్యారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, కందిమల్ల శిశుపాల్‌రెడ్డి, పోకల దేవదాసు, జడల ఆదిమల్లయ్య, దుబ్బాక వెంకట్‌రెడ్డి, సాగర్ల గోవర్ధన్, ఎస్‌కె ఇబ్రహీం, ఎండి జమీరుద్దీన్, ఎంపీటీసీలు మెండేసుజాత, జిట్ట పద్మ, ఉప సర్పంచ్‌కోమటిరెడ్డి కమలలు పాల్గొన్నారు.

కేసీఆర్ కిట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నార్కట్‌పల్లి: కేసీఆర్ కిట్‌ను గర్భిణిలు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది కోరారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎల్లారెడ్డిగూడెంకు చెందిన సుమలతకు ఆస్పత్రిలో ఆడపిల్లకు జన్మనించింది. ఈ సందర్భంగా ఆమెకు సీఎం కేసీఆర్‌కిట్‌ను డాక్టర్ హర్ష అందజేశారు. కార్యక్రమంలో స్టాఫ్ నర్స్ శైలజ, ఏఎన్ఎంలు ధనలక్ష్మి, సీతమ్మ, వీరమ్మలు ఉన్నారు.

రాబోయే ఎన్నికల్లో ఆప్‌దే విజయం

శాలిగౌరారం: వచ్చే సాధారణ ఎన్నికల్లో ఆమ్‌ఆద్మీ పార్టీ విజయం సాధిస్తుందని సూర్యాపేట జిల్లా ఆమ్‌ఆద్మీ పార్టీ కన్వీనర్ లింగిడి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని రామాంజపురం గ్రామంలో మండల కన్వీనర్ ఎంపల్ల పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన జరిగిన మండల స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల సపరిష్కారానికి తమ పార్టీ ముందుండి పని చేస్తుందన్నారు. కార్యక్రమంలో వేల్పుల వెంకన్న, బొడ్డు నాగరాజు, సోమయ్య, భిక్షమయ్య, చిలుకూరి యాదగిరి, తరాల సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

వికాస సమితి పోస్టర్ ఆవిష్కరణ

కట్టంగూర్: నల్లగొండ టౌన్‌హాల్‌లో ఈనెల 28న జరిగే సమాచార హక్కు వికాస సమితి రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ కట్టంగూర్‌లో శనివారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు జహంగీర్, లతీఫ్‌ఖాన్, సున్నం సైదులు, శ్రీను, ఉస్మాన్, రవి, జయంత్ తదితరులు ఉన్నారు.

ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలి

నకిరేకల్:నకిరేకల్‌లోని ప్రభుత్వ బాలుర జూనియర్, డిగ్రీ కళాశాలలలో విద్యనభ్యసించేందుకు విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని నకిరేకల్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ యాదగిరి కోరారు. వివరాలకు సెల్ నెంబర్ 9949512371ను సంప్రదించాలని కోరారు.

నూతన నోట్లపై అంబేద్కర్ బొమ్మ ముద్రించాలి

నార్కట్‌పల్లి: కేంద్ర ప్రభుత్వం, రిజర్వ్‌బ్యాంక్ నూతనంగా తీసుకురానున్న రూ.50, రూ.200ల నోట్లపై రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ బోమ్మను ముద్రించాలని మండలంలోని చౌడంపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం ప్రకటనలో డిమాండ్ చేశారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

కట్టంగూర్: మండలంలోని పిట్టంపల్లి గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బొడ్డుపల్లి సతీశ్, ఎస్‌కే జాని, శివ , రవి, నవీన్‌ల మరికొంత మంది చేరారు.

ఆంధ్రజ్యోతి
jyothimiryalguda@gmail.com
5 మిర్యాలగూడ
నల్లగొండ ● ఆదివారం 27 ఆగస్టు 2017

విద్యార్థులకు ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ

మిర్యాలగూడ అర్బన్: పట్టణంలోని నవజీవన్ పాఠశాల విద్యార్థులకు శనివారం వైద్యసిబ్బంది ఎంఆర్ వ్యాక్సిన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వైద్యులు డాక్టర్ సాహితి, సాంబశివరావు మాట్లాడుతూ రుబెల్లా, తట్టు నివారణ కోసం పంపిణి చేస్తున్న వ్యాక్సిన్‌ను 15ఏళ్లలోపు చిన్నారులకు అందించేందుకు పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రామకవచం నాగరాజు, ప్రిన్సిపాల్ విజయకుమారి, నాగమణి, పద్మ, సరస్వతి, వెంకన్న, శ్రీనివాస్, నాగమణి, అర్పిత, హైమావతి, వసుంధర, విష్ణుకుమారి పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో సిబ్బంది కొరత

- పుర సేవల్లో తీవ్ర జాప్యం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మిర్యాలగూడ టౌన్: పట్టణంలోని మునిసిపల్ కార్యాలయాన్ని సిబ్బంది కొరత వేధిస్తోంది. గ్రామ పంచాయతీ నుంచి గ్రేడ్-1 మునిసిపాలిటీగా అభివృద్ధి చెందిన మునిసిపల్ కార్యాలయంలో ప్రజలకు సేవలందించేందుకు సిబ్బంది సరిపడా లేరు. 36 వార్డుల ప్రజలకు సేవలందించేందుకు అవసరమైన సిబ్బంది లేరనేది వాస్తవం. మిర్యాలగూడ పురపాలక సంఘంలో ఇద్దరు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉండాల్సినప్పటికీ ప్రస్తుతం ఒక్క శానిటరీ ఇన్‌స్పెక్టర్ మాత్రమే ఉన్నారు. మరొక శానిటరి ఇన్‌స్పెక్టర్ నియామకం జరిగినప్పటికీ విధులకు హాజరుకావడం లేదు. సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు నలుగురు ఉండాల్సి ఉండగా ఇద్దరిద్దరు మాత్రమే ఉన్నారు. బిల్ కలెక్టర్లు సరిపడా లేరు. ప్రస్తుతమున్న బిల్ కలెక్టర్లతో పట్టణ ఆస్తి వివరాలను జియో ట్యాగింగ్ చేసేందుకు కేటాయించడంతో ఆస్తి పన్నుల వసూళ్లలో జాప్యం జరుగుతోంది. అంతేగాక కార్యాలయానికి ఆస్తి పన్నులు చెల్లించేందుకు నేరుగా వచ్చిన యజమానులకు కార్యాలయ పనివేళల్లో బిల్ కలెక్టర్లు అందుబాటులో ఉండటం లేదని వాపోతున్నారు. టౌన్ ప్లానింగ్ విభాగంలో టీపీఎస్‌లు ఇద్దరు ఉండాల్సి ఉండగా ఒక్కరే విధులు నిర్వహిస్తున్నారు. టీపీబీవోలు నలుగురు ఉండాల్సి ఉండగా ఒక్కరే ఉన్నారు. శాశ్వత కంప్యూటర్ ఆపరేటర్లు ఇద్ద రు ఉండాల్సిఉండగా ఒక్కరి నియామకం కూడా జరగకపోవడంతో ప్రైవేట్ ఆపరేటర్ల హవా నడుస్తుంది. ప్రజారోగ్య విభాగంలో సేవలందించాల్సిన వర్కర్లు 41మందికి గానూ 29మందే ఉన్నారు. కాగా 36 వార్డుల లోని పారిశుధ్య సేవల నిర్వహణకు 42 మం ది శాశ్వత కార్మికులు ఉన్నారు. వీరుగాక వివిధ సొసైటీల ద్వారా 267 మంది కాంట్రాక్టు సిబ్బంది మాత్ర మే పారిశుధ్య విధులు హాజరవుతుండగా అనేక వార్డుల్లో 8నుంచి 12 రోజులకోసారే పారిశుధ్య పనులను నిర్వహిస్తున్నారని పలు కాలనీల ప్రజలు పేర్కొంటున్నారు. అంతేగాక వార్డులు పెరిగినా, జనా భా రెట్టింపవుతున్నా శాశ్వత పారిశుధ్య కార్మికుల నియామకాలు జరగడం లేదని, పూర్తి స్థాయిలో 115మంది సిబ్బందికి గానూ 67మంది సిబ్బందితోనే గ్రేడ్ వన్ మునిసిపాలిటీ విధులు నిర్వహిస్తోంది. వివిధ విభాగాల్లో 48మంది ఉద్యోగులు, సిబ్బంది నియామకం జరగాల్సిఉంది.



ఉన్నతాధికారులకు నివేదించాం



కార్యాలయంలో సిబ్బంది కొరతపై ఉన్నతాధికారులకు నివేదించాం. ప్రస్తుతం జరుగుతున్న ఉద్యోగ నియామకాల్లో మునిసిపల్ సిబ్బంది నియామకాలకు నోటిఫికేషన్లు విడుదలయ్యాయి. పరీక్షల ప్రక్రియ పూర్తి కాగానే సిబ్బం ది కొరత తీరుతుంది. ఆదర్శ మునిసిపాలిటీగా తీర్చిదిద్దేందుకు పట్టణ ప్రజలు సహకరించాలి.

-సత్యబాబు, మునిసిపల్ కమిషనర్

పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎంపీపీ రవీనాకరుణాకర్‌రెడ్డి

వేములపల్లి: ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పలు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీపీ నామిరెడ్డి రవీనాకరుణాకర్‌రెడ్డి అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమీక్షా సమావేశంలో జడ్పీటీసీ ఇరుగుదిండ్ల పద్మగోవింద్‌తో కలిసి మాట్లాడారు. అనంతరం శాఖల వారిగి నివేదికను సభ్యులకు వివరించారు. గత సంవత్సరం అద్దెకు తీసుకున్న బోరుబావులకు సంబంధించిన బిల్లులను ఇప్పించడంలో అధికారులు నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్నారని ప్రజాప్రతినిధులు అసహనం వ్యక్తం చేశారు. నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వివిధ కార్పొరేషన్ల ద్వారా అందజేసే రుణాల విషయంలోనూ అధికారుల తీరు బాధాకరమని ప్రజాప్రతినిధులు సమీక్ష సమావేశంలో పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావు ఎల్లారెడ్డి, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్లు దేశ్యానాయక్, లాల్‌బహదూర్ శాస్త్రి, సూపరింటెండెంట్ శంకర్ నాయక్, ఎంఈవో వీరయ్య, వైద్యాధికారులు సతీష్‌కుమార్, ముస్తాక్‌అహ్మద్, పశువైద్యాధికారులు మిర్యాల సందీప్, అర్చన, ఏఈలు అల్లుగబెల్లి శ్రీధర్‌రెడ్డి, జనార్ధన్, సంపత్, నరేష్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రాజరాజేశ్వరి, ఏపీవో శ్రీనివాస్‌రెడ్డి, ఏపీఎం అణుక్, సాక్షారభారతి కో ఆర్డినేటర్, రాజు, ఏఈవోలు సంతోషి, షఫి, దీప్తి, సర్పంచులు పందుల జానకి రాములు, పాల్వాయి శంకర్, జడరాములు, సక్కని సత్యం, వెంకట్‌రెడ్డి, ముత్తమ్మ, ఎంపీటీసీలు చిరుమర్రి పద్మరమణయ్య, అరుణమ్మ, యశోధమ్మ, పద్మ పాల్గొన్నారు.

నేడు అవగాహన సదస్సు

మిర్యాలగూడ టౌన్: మన మిర్యాలగూడ సామాజిక సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం నెటిజన్స్ సెక్యూరిటీ అంశంపై అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు సంస్థ సభ్యులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పట్టణంలోని మేరెడ్డి రాంచంద్రారెడ్డి గ్రంథాలయంలో ఉదయం 11గంటలకు నిర్వహించే సదస్సులో ప్రముఖ వక్త హరి వాలుగొండ నెట్ వినియోగ దారులకు ఆన్‌లైన్ భద్రతావిషయాలపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. సదస్సును సామాజిక మాధ్యమ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో పేర్కొన్నారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

మిర్యాలగూడ లీగల్: కోర్టు కేసులతో ఇబ్బంది పడుతున్న కక్షిదారులు సెప్టెంబర్ 9న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని అదనపు జిల్లా జడ్జి అజిత్‌సింహారావు అన్నారు. శనివారం స్థానిక కోర్టులో పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి శైలజాదేవి, ప్రధాన, అదనపు జూనియర్ జడ్జిలు పావని, శోభారాణి, స్పెషల్ మెజిస్ట్రేట్ లక్ష్మినారాయణ, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు విజయసారథి, పోలీస్ అధికారులు న్యాయవాదులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలి

మిర్యాలగూడ టౌన్: పెరికల అభివృద్ధికి ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించాలని పెరిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పోకల ప్రభాకర్ అన్నారు. శనివారం స్థానికంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పెరికలలో అధిక శాతం నిరుపేదలే ఉన్నారని వారందరికీ ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. సెప్టెంబర్ 24న పెరికల వన భోజన మహోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు.

మునిసిపల్ కార్మికులకు కనీస వేతనచట్టం అమలుచేయాలి

మిర్యాలగూడ అర్బన్: మునిసిపల్ కార్మికులకు కనీస వేతనచట్టం ప్రకారం జీతభత్యాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి డబ్బీకార్ మల్లేష్ అన్నారు. శనివారం స్థానికంగా మునిసిపల్ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మికులకు శ్రమకు తగిన వేతనాలు అందక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మునిసిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కరించాలని ఈ నెల 29, 30తేదీల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్మికులు తమ విధులు బహిష్కరించి సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం సమ్మె కరపత్రాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు మహ్మద్‌బిన్ సయ్యద్, మల్లు గౌతంరెడ్డి, సత్యనారాయణరావు, రామ్మూర్తి, కౌన్సిలర్ బావండ్ల పాండు, ఘని, మోహన్‌నాయక్, వెంకన్న, శ్రీను, అంజయ్య, లింగయ్య, మోహన్, ఈశ్వరమ్మ, కమలమ్మ, లింగమ్మ పాల్గొన్నారు.



సమ్మె కరపత్రాలను విడుదల చేస్తున్న సీఐటీయూ నాయకులు

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి : జానా



యువకులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న జానారెడ్డి

మిర్యాలగూడ: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని సీఎల్పీ నేత జానారెడ్డి అన్నారు. పట్టణానికి చెందిన వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు సీఎల్పీ నేత కొందూరు జానారెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానారెడ్డి మాట్లాడుతూ టీఆర్ఎస్ పరిపాలనా విధానంతో అసంతృప్తికి లోనైన ప్రజలు సొంత గూటికి చేరుతున్నారన్నారు. 2019లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శంకర్‌నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ కరీమ్, టీపీసీసీ సభ్యులు పగిడి రామలింగయ్య యాదవ్, ధీరావత్ స్కైలాబ్‌నాయక్, చిరుమర్రి కృష్ణయ్య, ఈశ్వరాచారి, సలీమ్, ఎల్లమ్మ, ఉమ తదితరులు పాల్గొన్నారు.

దామరచర్ల: మండలకేంద్రంలో పలువురు మైనారిటీ యువకులు కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో సీఎల్పీ నేత జానారెడ్డి, జడ్పీటీసీ కేతావత్ శంకర్‌నాయక్, నాయకులు పగిడి రామలింగయ్యయాదవ్, ధీరావత్ స్కైలాబ్‌నాయక్, పడిగపాటి కోటిరెడ్డి, గాలం వెంకన్నయాదవ్, గాజుల శ్రీనివాస్, ఆకారపు గోపాల్, మారెళ్ల రాంరెడ్డి, ఖాదర్ ఉన్నారు.

దేవరకొండ ముఖ్య ప్రజాప్రతినిధులు, అధికారుల ఫోన్ నెంబర్లు

జడ్పీ చైర్మన్	నేనావత్ బాలూనాయక్	9440867082
ఎమ్మెల్యే	ఆర్.రవీంద్రకుమార్	9440140755
ఎంపీపీ	శ్రీనివాస్ యాదవ్	9949014329
నగరపంచాయతీ చైర్మన్	మంజ్యానాయక్	9618455166
నగర పంచాయతీ వైస్‌చెర్మన్	జాన్‌యాదవ్	9440113830
దేవరకొండ డీఎస్పీ	రవికుమార్	9440795638
దేవరకొండ ఆర్డీఓ	లింగ్యానాయక్	8332843720
జడ్పీటీసీ	ఆలంపల్లి నర్సింహా	9440335121

ప్రధాన రహదారులు గుంతలమయం

- కాలనీల్లో నిల్వ ఉన్న మురుగునీరు
- ఇబ్బంది పడుతున్న పట్టణ ప్రజలు
- పట్టించుకోని అధికారులు

కొండమల్లేపల్లి: హైదరాబాద్ - నాగార్జునసాగర్ ప్రధాన రహదారిపై ఉన్న మేజర్ గ్రామపంచాయతీ, నూతనంగా ఏర్పడిన కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ప్రధానరహ దారులపై గుంతలు ఏర్పడి వర్షపునీరు నిల్వ ఉండడంతో వాహన దారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గుంతలలో నీరు నిల్వ ఉండడంతో వాహనదారులు గుర్తించక ప్రమాదాలకు గురవుతున్నారు. అలాగే పట్టణంలోని పలు కాలనీలలో వర్షపునీరు, మురుగునీరు నిల్వ ఉండడంతో దోమలు అధికమై ఇళ్లలోకి చొరబడి వ్యాధుల భారిన పడుతున్నామని ప్రజలు వాపోతున్నారు. మలేరియా, డెంగ్యూ, సీజన్ వ్యాధులు ప్రభలుతున్నాయని, మురుగనీరు ఇళ్ల మధ్యలో ఉండడంతో వాసన భరించలేకపోతున్నామని పలు కాలనీల వాసులు పేర్కొంటున్నారు. గతంలో గ్రామపంచాయతీకి ఫిర్యాదు చేసినా ఫలితంలేదని ప్రజలు తెలుపుతున్నారు. ఇప్పటికైనా గ్రామపంచాయతీ సిబ్బంది స్పందించి ప్రధానరోడ్లపై ఉన్న గుంతలకు మరమ్మతులు, కాలనీలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



కొండమల్లేపల్లి ప్రధాన రహదారిపై ఏర్పడిన గుంతలు, నిలిచిన వర్షపు నీరు

గాయాల పాలవుతున్నాం



పట్టణ ప్రధానరహదారిపై గుంతలు ఏర్పడడంతో వర్షపునీరు నిలువ ఉండి ప్రమాదాలకు గురవుతున్నాం. అధికారులకు చెప్పినా పట్టించుకోవడంలేదు. సత్వరమే చర్యలు తీసుకోవాలి.

- ఇస్లావత్ సంతు, ఆటో డ్రైవర్

ఇంటర్వ్యూ



అర్హులందరికీ డబుల్ బెడ్‌రూం ఇళ్లు

● కిరణ్మయి, తహసీల్దార్

ఆంధ్రజ్యోతి: డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణాలు చేపట్టారా?

తహసీల్దార్: డబుల్‌బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. అర్హులందరికి డబుల్‌బెడ్‌రూం ఇళ్లు విడతల వారిగా అందజేస్తాం.

ఆంధ్రజ్యోతి: రైతుల భూసర్వే చేపడుతున్నారా?

తహసీల్దార్: కొండమల్లేపల్లి మండల పరిధిలోని చింతకుంట్ల, పెండ్లిపాకల అన్ని గ్రామాల్లో భూ సర్వేలను నిర్వహిస్తున్నాం. రైతులు సహకరించాలి.

ఆంధ్రజ్యోతి: ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటున్న వారిపై ఎలాంటి చర్యలు చేపడుతున్నారు?

తహసీల్దార్: ఎవరైనా ప్రభుత్వ భూములను ఆక్రమించుకుంటే చట్టరీత్యా చర్యలు చేపడుతున్నాం. కేసులు నమోదు చేస్తున్నాం.

- కొండమల్లేపల్లి

'విమర్శించే స్థాయి లేదు'

హాలియా: ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి కేసీఆర్‌ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని మండల టీఆర్ఎస్ అధ్యక్షుడు ఎక్కలూరి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హాలియాలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ 70 సంవత్సరాలుగా దేశంలో కాంగ్రెస్ పార్టీ కుటుంబ పాలనలో ఉండి చేసింది ఏమీ లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొంది నిరంతరం రాష్ట్ర అభివృద్ధికి పాటుపడుతున్నారన్నారు.

కూరగాయల ధరలు

టమాట కిలో రూ.60, ఆలుగడ్డ40, పచ్చిమిర్చి70, బెండకాయ40, కాకరకాయ40, దొండకాయ40, క్యాబేజీ 45, దోసకాయ40, క్యారెట్30, బీరకాయ40, చిక్కుడు60, చామగడ్డ25, వంకాయ30, పాలకూరకట్ట10, కొత్తిమీర5, పుదీన5.

సినిమాలు

దేవరకొండ

మనోజ్ - నేనేరాజు నేనే మంత్రి

శ్రీవెంకటేశ్వర - జయ జానకి నాయక

గ్యాస్ సమాచారం

ఈనెల 18వరకు బుక్ చేసుకున్న హెచ్‌పీగ్యాస్ వినియోగదారులకు దేవరకొండ పట్టణంతోపాటు పెద్దవూర మండలంలో శుక్రవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

1న చలో కలెక్టరేట్

డిండి: నూతన పింఛన్ విధానాన్ని రద్దు చేయాలంటూ సెప్టెంబర్ 1న తలపెట్టిన చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎల్.సత్యానారాయణ కోరారు. శనివారం మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. పాత పింఛన్ స్కీంను ప్రవేశపెట్టాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, లక్ష్మయ్య, జయరాజు, తిరుపతయ్య, ఫరంగి, ధనమ్మ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: సెప్టెంబర్ 1ని సామాజిక సెలవు దినంగా ప్రకటించాలని శనివారం స్థానిక ప్రభుత్వ ఉపాధ్యాయులు టీఎస్‌సీపీఎస్ ఈఏ ఆధ్వర్యంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో 2004లో ప్రవేశపెట్టబడిన కాంట్రిబ్యూటరీ పింఛన్ విధానం రద్దు కొరకు ఖిల్లాపత్ దివాస్ సెప్టెంబర్ 1 సామాజిక సెలవులో ప్రతి ప్రభుత్వ ఉపాధ్యాయులు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో నర్రగోపాల్‌రెడ్డి, మోహన్, సంతోష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చందంపేట: కాంట్రిబ్యూటరీ పింఛన్ స్కీంను రద్దు చేయాలని డిమాండ్ చేస్తు సెప్టెంబర్ 1న హైదరాబాద్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సీపీఎస్ ఉపాధ్యాయ ఉద్యోగ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణకాంత్‌నాయక్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను తహసీల్దార్ యాకుబ్, నేరేడుగొమ్ము మండలంలో కృష్ణకాంత్‌నాయక్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణకాంత్‌నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగులకు లోపబూయిష్టమైన సామాజిక ఆర్థిక భద్రత, భరోసా లేని సీపీఎస్ విధానం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్1 హైదరాబాద్‌లోని బోడుప్పల్ ఎగ్జిబీషన్ గ్రౌండ్‌లో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చిన్న ముత్యాలు, మోహన్‌బాబు, రాజవర్ధన్‌రెడ్డి, నర్సింహ, మంగమ్మ, కవిత, షరీఫ్, లింగంపల్లి మధు, నాగలక్ష్మీ, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.



చందంపేటలో మహాధర్నా వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలి

డిండి: కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా సహాయకార్యదర్శి నూనె రామస్వామి కోరారు. శనివారం ఏఐటీయూసీ మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 20 నుంచి 25 వరకు తలపెట్టిన సైకిల్‌జాతను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, లక్ష్మయ్య, శేఖర్ పాల్గొన్నారు.

క్రీడాకారుల ర్యాలీ

దేవరకొండ టౌన్: ధ్యాన్‌చంద్ జయంతి జ్ఞాపకార్థం స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో క్రీడాకారులతో ర్యాలీ నిర్వహించారు. క్రీడాకారుల ఐక్యత వర్ధిల్లాలని, క్రీడా స్ఫూర్తితో రాణించాలని అసోసియేషన్ సభ్యులు కోరారు. కార్యక్రమంలో ఎన్‌వీటీ, శ్రీధర్‌గౌడ్, కృష్ణకిషోర్, రాజు, రాంసింగ్, వెంకటేశ్వర్లు, ఆర్య, సిరాజ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

'ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలి'

కొండమల్లేపల్లి: ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి ఉండాలని టీఆర్ఎస్‌వీ విద్యార్థి సంఘం మండల అధ్యక్షుడు ఖదీర్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మాతృమూర్తి మదర్ థెరిస్సా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మదర్ థెరిస్సా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ ప్రతి ఒక్కరూ మధర్‌థెరిస్సా స్ఫూర్తితో ముందుకెళ్లాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నేలపట్ల వెంకటేష్, కొర్ర వెంకటేష్, యాదగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

'పార్టీ ప్రతిష్టకు కృషి'

కొండమల్లేపల్లి: భారతీయ జనతాపార్టీ ప్రతిష్టకు కృషి చేస్తానని బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చనమోని రాములు అన్నారు. శనివారం మండల పాలకేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయ మాట్లాడారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్ తనను అసెంబ్లీ కన్వీనర్‌గా ఎంపీక చేశారని ఆయన తెలిపారు. అలాగే కొండమల్లేపల్లి పట్టణ అధ్యక్షుడిగా గంట శ్రీనివాస్‌ను ఎన్నుకున్నట్లు బీజేపీ మండల అధ్యక్షుడు వరికుప్పల వెంకటేష్ తెలిపారు. సమావేశంలో గిరిజన మోర్చ జిల్లా ఉపాధ్యక్షుడు నేనావత్ లక్ష్మణ్ నాయక్, గోగికార్ ప్రవీణ్‌కుమార్, గంట శ్రీనివాస్, జితేందర్ తదితరులు పాల్గొన్నారు.



రాములుకు మిఠాయి తినిపిస్తున్న నాయకులు

వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

కొండమల్లేపల్లి: సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో శనివారం సమాచార హక్కు చట్టం వాల్‌పోస్టర్‌ను తహసీల్దార్ కిరణ్మయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం ప్రజలకు బ్రహ్మాస్త్రం వంటిదని, అది ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ నెల 28న జిల్లాకేంద్రంలో నిర్వహించే రాష్ట్ర ప్రథమ మహాసభను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర కార్యదర్గ సభ్యుడు కాట్రావత్ రాజు నాయక్, కాట్రావత్ రామకృష్ణ, కిషన్, గోవింద్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం

పాఠశాలలో వ్యాక్సిన్ల పంపిణీ

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని దేవరకొండ రోడ్డులో ఉన్న ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థులకు మీజిల్స్ రూబెల్లా వ్యాక్సిన్లు వేశారు. వ్యాక్సినేషన్ విధానాన్ని యునిసెఫ్ మానిటర్ సంజయ్‌పాండే, అబ్జర్వర్ డాక్టర్ ప్రభ, డబ్ల్యూహెచ్‌వో అబ్జర్వర్ డాక్టర్ సంతోష్‌రావు, రఫీఅహ్మద్, రమేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో డాక్టర్ విశ్వజ్యోతి, పాఠశాల ఇన్‌చార్జి హెచ్‌ఎం రవికుమార్, పాఠశాల ఆరోగ్య కమిటీ కన్వీనర్ నరసింహారెడ్డి, విద్యాకమిటీ చైర్మన్ రవీందర్, మల్లేశం, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

నల్లగొండ కల్చరల్: ఆర్జాలబావి భక్తాంజనేయస్వామి సేవా సంస్థ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఆలయ పూజారి సిరిప్రగడ శ్రీనివాస్‌శర్మ, ప్రధాన కార్యదర్శిగా గాదె కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడు బూరె వేణు, కోశాధికారి వసంత, జాయింట్ సెక్రటరీ మారె సైదులు, గౌరవాధ్యక్షుడు జి.విక్రమ్‌రెడ్డి, ముఖ్య సలహాదారు పోచంపల్లి రమణ, లీగల్ అడ్వైజర్‌గా కంచనపల్లి రాజేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

నేడు బీజేపీ మండల సమావేశం

తిప్పర్తి: మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం ఆదివారం ఉదయం 10 గంటలకు ఉంటుందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్ అన్నారు. కార్యకర్తలు సకాలంలో హాజరు కావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్ కోరారు.

చర్లగూడెం నిర్వాసితులకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వాలి

నల్లగొండరూరల్: మర్రిగూడెం మండలం చర్లగూడెం రిజర్వాయర్‌లో ముంపునకు గురయ్యే గ్రామాలకు స్పెషల్ ప్యాకేజీ ఇవ్వాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండా శ్రీశైలం డిమాండ్ చేశారు. శనివారం రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టర్ గౌరవ్ ఉప్పల్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజర్వాయర్‌లో ముంపునకు గురయ్యే గ్రామాలకు స్పెషల్ ప్యాకేజీతో పాటు భూనిర్వాసితులకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ఎకరానికి రూ.20 లక్షలు చెల్లించాలని కోరారు. ప్రభుత్వం ఎకరానికి రూ.4.15 లక్షలు చెల్లించి రైతుల భూములు అన్యాయంగా తీసుకుంటుందని ఆరోపించారు. రైతులకు న్యాయం జరిగేంత వరకు రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వి.వెంకటేశ్వర్లు, నారి అయిలయ్య, వసంతకుమార్, కృష్ణ, అంజయ్య, యాదయ్య పాల్గొన్నారు.

ట్యాంక్‌ను కూల్చివేయాలి

తిప్పర్తి: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్న ఓవర్‌హెడ్ ట్యాంక్‌ను కూల్చివేయాలని సీపీఎం మండల కార్యదర్శి రొట్టెల రమేష్ కోరారు. శనివారం ఆ పాఠశాలలోని శిథిలావస్థకు చేరిన ట్యాంక్‌ను ఎస్‌ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ నాయకులతో కలిసి పరిశీలించారు.

శిక్షణకు హాజరు కావాలి

నల్లగొండ రూరల్: మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 27, 28, 29 తేదీల్లో జరిగే రైతు సంఘం రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులకు జిల్లా నుంచి రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండా శ్రీశైలం తెలిపారు. ఈ శిక్షణ సమావేశంలో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.

భోజన కార్మికురాలే ఉపాధ్యాయురాలిగా...

సెలవులో ఒక ఉపాధ్యాయుడు...
హెచ్‌ఎం డుమ్మా
ఖాళీగా కూర్చున్న విద్యార్థులు
జొన్నలగడ్డలగూడెం ప్రాథమిక పాఠశాల పరిస్థితి

తిప్పర్తి: ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెబుతున్నా క్షేత్రస్థాయిలో కొంతమంది ఉపాధ్యాయులు అనుకున్న విధంగా పనిచేయకపోవడంతో ప్రభుత్వ లక్ష్యం నెరవేరడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే కొన్ని పాఠశాలలో విద్యార్థులు లేక మూతపడ్డాయి. మరికొన్ని పాఠశాలల్లో కేవలం 20 నుంచి 35 లోపు విద్యార్థులు ఉన్న పాఠశాలల సంఖ్య చాలా ఉంది. విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులు సరైన విద్యాబోధన చేయడం లేదనే కారణంతోనే ఎంత భారమైన ప్రైవేటు పాఠశాలల వైపు మొగ్గు చూపుతున్నారు. మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు ఉపాధ్యాయులు ఎక్కువగా పాఠశాలలకు వెళ్లకుండా డుమ్మా కొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. మండలంలోని జొన్నలగడ్డలగూడెం ప్రాథమిక పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉన్నారు. ఆ పాఠశాలలో 33 మంది విద్యార్థులు ఉన్నారు. శనివారం ఓ ఉపాధ్యాయుడు సెలవు పెట్టగా విధుల్లో ఉండాల్సిన హెచ్‌ఎం మాత్రం ఉదయం పూట పాఠశాలకు పూర్తిగా హాజరుకాలేదు. దీంతో వంటలు చేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికురాలే ఉపాధ్యాయురాలిగా మారి విద్యార్థులను చూసుకుంది. ఆ కార్మికురాలు అనధికారికంగా వలంటీర్‌గా కూడా పనిచేస్తున్నట్లు సమాచారం. ఆ హెచ్‌ఎం తరచుగా పాఠశాలకు ఆలస్యంగా వస్తుంటాడని, విద్యార్థులకు చదువు సరిగా చెప్పడం లేదని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ఆ పాఠశాల జిల్లా కేంద్రానికి 11 కిలోమీటర్ల దూరంలోనే ఉన్నా పాఠశాలకు సమయపాలన పాటించకపోవడం గమనార్హం. ఇలాంటి ఉపాధ్యాయులపై జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.





భోజన కార్మికురాలే ఉపాధ్యాయురాలుగా ఉన్న దృశ్యం, పాఠశాల

నాకెలాంటి సెలవు చీటీ అందలేదు

● ఎంఈవో అరుణ, తిప్పర్తి

జొన్నగడ్డలగూడెం పాఠశాల హెచ్‌ఎం నుంచి నాకెలాంటి సెలవు చీటీ అందలేదు. నిబంధన ప్రకారం హెచ్‌ఎం సెలవు కావాలంటే ఎంఈవో అనుమతి తీసుకోవాలి. ఏదైనా అత్యవసర పరిస్థితి ఉంటే ఫోన్ ద్వారా తెలియజేయాలి. కాని ఎలాంటిదేమి జరగలేదు. దీనిపై పరిశీలించి చర్యలు తీసుకుంటాం.

హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి

● మెరుగు సాయి, విద్యార్థి తండ్రి



పాఠశాల విధులకు హాజరుకాని హెచ్‌ఎంపై చర్యలు తీసుకోవాలి. తరచుగా పాఠశాలకు ఆలస్యంగా వస్తున్నాడు. విద్యార్థులకు చదువు కూడా సరిగా రావడం లేదు. కనీసం అక్షరాలు కూడా రావడం లేదంటే టీచర్ల బోధన తీరు ఎలా ఉందో ఇట్టే తెలుస్తుంది.

పండుగలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ ప్రకాష్‌రెడ్డి

● ఎస్పీ ప్రకాష్‌రెడ్డి

నల్లగొండ క్రైం: జిల్లా వ్యాప్తంగా అన్ని మతాల వారు పండుగలను ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎస్పీ ప్రకాష్‌రెడ్డి సూచించారు. పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో శనివారం జిల్లా కేంద్రంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కవాతును ఎస్పీ గడియారం సెంటర్ వద్ద ప్రారంభించి మాట్లాడారు. వినాయక చవితి ఉత్సవాలకు పోలీసు శాఖ ఆధ్వర్యంలో పటిష్ట భద్రత ఏర్పాటు చేశామన్నారు. వినాయక చవితితో పాటు రానున్న బక్రీద్ పండుగలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా జరుపుకోవాలని అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా కేంద్రంలో పోలీసు కవాతు నిర్వహించటం జరిగిందన్నారు. గడియారం సెంటర్ నుంచి వన్ టౌన్ పోలీసు స్టేషన్ మీదుగా పట్టణంలో కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ సుధాకర్, సీఐలు తుల శ్రీనివాస్, ఆదిరెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్ఐలు వీడీఆర్‌ఎల్ ప్రసాద్, వివిధ విభాగాల పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ఘనంగా కంచర్ల జన్మదిన వేడుకలు



కేక్ కట్ చేస్తున్న భూపాల్‌రెడ్డి

నల్లగొండ కల్చరల్: టీడీపీ నల్లగొండ నియోజకవర్గ ఇన్‌చార్జి కంచర్ల భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మర్రిగూడ స్టేజీ వద్ద గల రేణుకా ఎల్లమ్మ దేవాలయంలో కంచర్ల భూపాల్‌రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీ చేశారు. చర్లపల్లిలోని స్నేహ అనాథాశ్రమంలో అనాథ పిల్లలకు భోజనం, పండ్లు పంపిణీ చేశారు. అదే విధంగా పలు ప్రాంతాల్లో భూపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా టీడీపీ శ్రేణులు వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు పిల్లి రామరాజు, సైదిరెడ్డి, రాధికాయగంధర్‌రెడ్డి, గోవర్ధన్, మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఎల్‌జీ షోరూం ఏర్పాటు అభినందనీయం



ఎల్‌జీ షోరూంను ప్రారంభిస్తున్న కోమటిరెడ్డి, చైర్‌పర్సన్ లక్ష్మి

● ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నల్లగొండ టౌన్: రాష్ట్రంలోనే అతిపెద్ద ఎల్‌జీ షోరూంను జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయటం అభినందనీయమని ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని హైదరాబాద్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎల్‌జీ షోరూంను శుక్రవారం ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు అందుబాటులో ధరలు ఉండేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మీశ్రీనివాస్, ప్రొప్రైటర్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణేష్ ఉత్సవాలు

- వాడవాడలా మండపాలు
- భక్తి శ్రద్ధలతో పూజలు

మిర్యాలగూడ టౌన్: వినాయక చవితి వేడుకలు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం పట్టణంలో వర్షం కురిసినప్పటికీ భక్తులు గణనాధులను మంటపాలకు తరలించారు. గణేష్ మార్కెట్లో ఏర్పాటు చేసిన విగ్రహానికి ఉత్సవ కమిటీ అధ్యక్షుడు తిరునగరు శ్రవణ్‌కుమార్ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. షాబూనగర్‌లో నిర్వహించిన ఉత్సవాలకు మునిసిపల్ చైర్‌పర్సన్ తిరునగరు నాగలక్ష్మీభార్గవ్ దంపతులు హాజరయ్యారు.

డాక్టర్స్ కాలనీలో.డాక్టర్ వాసంతి అశ్విన్ కుమార్, అంజయ్య దంపతులు వినాయక వ్రతాన్ని ఆచరించారు. ప్రత్యేక పూజ నిర్వహించారు. తెనాలి సుధాకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఉత్సవాల్లో ప్రధాన కార్యదర్శులు వనం దయాకర్, చెరుపల్లి కరుణాకర్, రవి, మురళి, అంజి, శ్రీనివాసరెడ్డి, నర్సింహరెడ్డి, బంటు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.


నిడమనూరులో..

రామాలయంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్సవాలకు ఆర్డీవో కిషన్‌రావు, డీఎస్పీ రాంగోపాల్‌రావు, హాజరయ్యారు. వారి వెంట తహసీల్దార్ కృష్ణారెడ్డి, సీఐలు వెంకటేశ్వర్‌రెడ్డి, సాయి ఈశ్వర్ తదితరులుండగా కార్యక్రమంలో రేపాల పురుషోత్తంరెడ్డి, జొన్నలగడ్డ కమలాకర్‌రెడ్డి, నక్క రవిబాబు, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, శివశంకర్, సతీష్ పాల్గొన్నారు.

హనుమాన్‌పేట సాయిబాబా ఆలయంలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ తాత్కాలిక అధ్యక్షుడు మంచుకొండ వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన పూజా కార్యక్రమంలో కోటిరత్నం, రమేష్, ఇందిర, సైదులు, అనిత, సుధ, నాగరాజు, సీతమ్మ తదితరులు పాల్గొన్నారలో


మిర్యాలగూడ డాక్టర్స్ కాలనీలో..


రామాలయంలో వినాయక వేడుకల్లో ఆర్డీవో, డీఎస్పీ

పట్టణంలోని శాంతీనగర్‌లో గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన పూజలకు వంగాల నిరంజన్‌రెడ్డి, అనిరెడ్డి యోగీశ్వర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో రామకృష్ణారెడ్డి, పష్పలత తదితరులు పాల్గొన్నారు.

రాఘవేంద్ర అపార్టుమెంట్‌లో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు కొడిదల శివరాంరెడ్డి ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అత్తి వెంకటేశ్వర్లు, ఎడవెల్లి శ్రీనివాసరెడ్డి, చవ్వా వెంకటరెడ్డి, ఆకారపు లింగయ్య, నారాయణ మన్మధరెడ్డి, సోమనాథం పాల్గొన్నారు.

నాగార్జునసాగర్: ఆది దేవుడైన వినాయకునికి శుక్రవారం వినాయక చవితి సందర్భంగా సాగర్ హిల్ కాలనీలోని వరసిద్ధి వినాయక దేవాలయంలో భక్తిశ్రద్ధలతో బక్తులు పూజలు నిర్వహించారు. హిల్‌కాలనీ, ఫైలాన్ కాలనీల్లో వీధి వీధిన వినాయక మండపాలు వెలిశాయి. హిల్‌కాలనీలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రత్యేక పూజలు చేశారు.


గణేష్ మార్కెట్లో పూజలు నిర్వహిస్తున్న శ్రవణ్‌కుమార్ దంపతులు

గుర్రంపోడు: మండలంలోని అన్ని గ్రామాలలో గణనాధులు శుక్రవారం కొలువుదీరారు. వినాయక చవితి సందర్భంగా వాడవాడలా గణపతి మండపాలు వెలిశాయి. కొప్పోలు, పాల్వాయి దేవాలయాలలో ఏర్పాటు చేసిన గణనాధుల వద్ద భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేశారు.

నిడమనూరు: వినాయక చవితి పండుగను నిడమనూరు మండలంలో శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా వినాయక విగ్రహాలను పెద్ద ఎత్తున ప్రతిష్టించారు. కార్యక్రమంలో సర్పంచ్ ముత్తయ్య, మాజీ సర్పంచులు విరిగినేని అంజయ్య, బొల్లం బాలయ్య, చినవీరయ్య, కోమటి వెంకన్న, నల్లబోతు వెంకటేశ్వర్లు, కేవీటీ, కుందూరు లక్ష్మారెడ్డి, మెరుగు మధు, శేషరాజు భిక్షమయ్య, ఎం.వెంకటయ్య, కోమటి మధు, విశ్వనాధుల రమేష్, కుంచం సతీష్, మందాలపు మురళి, కాలె మస్తాన్‌రావు, గాయకవాడ లక్ష్మినారాయణ, మంచికంటి శాంతి పాల్గొన్నారు.

హాలియా: వినాయకచవితి సందర్భంగా శుక్రవారం నవరాత్రి ఉత్సవాలు అనుముల మండలం, హాలియాలో ఘనంగా ప్రారంభయ్యాయి. అనుముల మండలం మొత్తం భక్తులు 189 విగ్రహాలను ఏర్పాటు చేసి ఆయా మండపాల్లో పూజలు నిర్వహిస్తున్నారు. గురువారం సాయంత్రం నుంచి శుక్రవారం మధ్యాహ్నం వరకు కూడా భక్తులు వినాయక విగ్రహాలను కొనుగోలు చేసి వారి వారి మండపాలకు తరలించారు.


హాలియాలో...

తిరుమలగిరి(సాగర్): మండల పరిధిలోని పలు గ్రామాల్లో, తండాల్లో వినాయకుని నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. వినాయకచవితి రోజున యువకులు వారి గ్రామాల్లో విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రంగుండ్ల గ్రామంలో వినాయకుని విగ్రహం వద్ద సర్పంచ్ ఆంగోతు భగవాన్ నాయక్, డాక్టర్ అమృత్, లలిత పాల్గొన్నారు.

పెద్దవూర: పెద్దవూరలోని మంటపం వద్ద జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కర్నాటి భాస్కర్ రెడ్డి,పబ్బు యాదగిరి,వూరె వెంకన్న,కాటెపల్లి వెంకటయ్య,మిట్టపల్లి శ్రీనివాస్,శేఖర్,మల్లయ్య,అంజయ్యతదితరులున్నారు.

మాడ్గులపల్లి: మండలంలోని ఆయా గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలను భక్తులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి భక్తులు పూజలు చేశారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచ్‌లు పుల్లెంల సైదులు, కట్టా అనురాధ శ్రీనివాస్‌రెడ్డి, కోరె భాస్కర్, చింతకాయల వెంకటమ్మ, మునగాల అలివేలు, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.


తిరుమలగిరి సాగర్‌లో...

బెల్టుషాపు నిర్వాహకుల బైండోవర్

నిడమనూరు: మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 22మంది బెల్టుషాపు నిర్వాహకులను శనివారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ బీమనమోని యాదయ్య తెలిపారు. వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యగా బెల్టుషాపు నిర్వాహకులను స్థానిక తహసీల్దార్ మందడి నాగార్జున్ రెడ్డి ఎదు ట బైండోవర్ చేసి, అనంతరం వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఎస్ఐ అంకూరి జయానందం, సిబ్బం ది రాములునాయక్, లక్ష్మి, శ్రీను, నరేందర్ ఉన్నారు.

తిరుమలగిరి(సాగర్): ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా మద్యాన్ని విక్రయిస్తున్న కొంపల్లి, రాజవరం, డొక్కలబావి, రంగుండ్ల, తిరుమలగిరి గ్రామాలకు చెందిన 15 మంది బెల్ట్ షాపు నిర్వాహకులను ఎఎస్.ఐ. ఎల్లయ్య, స్థానిక తహసీల్దార్ ఎడ్ల వెంకటేశ్వర్లు ఎదుట బైండోవర్ చేశారు.


బెల్టుషాపు నిర్వాహకులను బైండోవర్ చేస్తున్న దృశ్యం

ముగ్గురు రౌడీషీటర్లు...

గతంలో పలు వివాదాల్లో కేసులు నమోదైన ముగ్గురిని స్థానిక పోలీసులు ముందుస్తు జాగ్రత్తగా తహసీల్దార్ వెంకటేశ్వర్లు ఎదుట హాజరుపరిచారు.

పెద్దవూర: వినాయకుని నవరాత్రుల సందర్భంగా అవాంచనీయ సంఘటనలు జరుగకుండా మండల పరిధిలోపాల్తీతండా, పెద్దవూర, బట్టుగూడెం గ్రామాల్లో ఉన్న సుమారు10మంది బెల్టుషాపుల నిర్వహాకులను శనివారం అరెస్టుచేసి, తహసీల్దార్ విజయ్‌కుమార్ ముందు బైండోవర్ చేసినట్లు ఎస్ఐ కె.శ్రీనివాస్‌తెలిపారు.

ఏడుగురు..

మండల పరిధిలోపెద్దగూడె. బట్టుగూడెం.తుంగతూర్తి గ్రామాల్లో ఉన్నటువంటి ఐదుగురు రౌడీ షీటర్లను వినాయక నవరాత్రుల సందర్భంగా బైండోవర్ చేశారు.

మనిషి జీవన విధానంపై

సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

మిర్యాలగూడ టౌన్: మనిషి జీవన విధానంపై సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయమని గిరిజన రిజర్వేషన్ల సాధన సమితి ఉమ్మడి జిల్లా చైర్మన్ బానావత్ రతన్‌సింగ్‌నాయక్ అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అత్యున్నత న్యాయస్థానం తీర్పుతో భారతదేశ గొప్పతనం మరో సారి రుజువైందన్నారు. మనిషి సంతృప్తిగా జీవించడం ద్వారా దేశ అభివృద్ధి మరింతగా పెరుగుతుందన్నారు.

తెగిపడిన కరెంట్ తీగ

మాడ్గులపల్లి: మండల కేంద్రంలోని అద్దంకి-నార్కట్‌పల్లి రహదారిపై శనివారం మధ్యాహ్న సమయంలో హైదరాబాద్ వెళ్తున్న లారీ విద్యుత్ వైర్లు తగలడంతో తెగి పడిపోయాయి. గమనించిన స్థానికులు వెంటనే సబ్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చి కరెంట్ సరఫరాను నిలుపుదల చేశారు. గతంలో రెండుసార్లు ఇలాగే విద్యుత్ వైర్లు తెగడంతో పెద్ద ప్రమాదం తప్పిందని అన్నారు.

ఆర్డీవో విధులకు ఆటంకం : ఒకరి అరెస్ట్

మిర్యాలగూడ: దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన కె. వెంకట్‌రెడ్డి భూమి రిజిస్ట్రేషన్ విషయంలో ఆర్డీవో బి.కిషన్‌రావుతో శనివారం ఆర్డీవో కార్యాలయంలో వాగ్వాదానికి దిగాడు. డివిజన్‌స్థాయి మెజిస్ట్రేట్ అధికారి అని చూడకుండా వీధిలో మాట్లాడినట్లుగా పరుష పదజాలంతో ఆర్డీవోను దూషిస్తూ విధులకు ఆటంకం కల్గించాడు. ఆర్డీవో నచ్చజెప్పినప్పటికీ కార్యాలయం నుంచి వెళ్లకుండా మెండిగా వ్యవహరించడంతో ఆర్డీవో పోలీసులకు ఫిర్యాదు చేశారు. వన్‌టౌన్ సీఐ వెంకటేశ్వర్‌రెడ్డి కార్యాలయానికి చేరుకొని వెంకట్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు. ఆర్డీవో ఫిర్యాదు మేరకు సీఐ కేసునమోదు చేసి ఆర్డీవో ఎదుట బైండోవర్ చేశారు. చేసిన తప్పును తెలుసుకొని మరోపర్యాయం అమర్యాదగా ప్రవర్తించనని ప్రభుత్వ అధికారుల విధులకు ఆటంకం కలిగించనని బతిమాలుకోవడంతో బైండోవర్ కేసుతో వెంకట్‌రెడ్డిని వదిలేశారు.

నలుగురు దొంగలు అరెస్టు

నాగార్జునసాగర్: నలుగురు దొంగలను అరెస్టు చేసి శనివారం నిడ్మనూరు కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు సాగర్ ఎస్సై గౌరు నాయుడు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం ఈ నెల 17న సాగర్ ఫైలాన్ కాలనీకి చెందిన ఆళ్ల మారమ్మ అనే వృద్ధురాలు రాత్రి ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో నలుగురు వ్యక్తులు మెడలో ఉన్న మూడు తులాల పుస్తెల తాడును లాక్కెళ్లారు. అదేరోజు భాదితురాలి ఫిర్యాదు మేరుకు దొంగల ఆచూకీ కోసం గాలిస్తుండగా శుక్రవారం రాత్రి కొత్త వంతెన వద్ద పోలీస్ చెక్ పోస్టు సమీపంలో పట్టుపడ్డారని తెలిపారు. నలుగురిలో ఎత్తిపోతల వద్ద ఉన్న ఏడో మైలుకు చెందిన శీలం నాగరాజు, గురజాల మండలం మడ్గుల గ్రామానికి చెందిన కోటూరి సురేష్ ఇద్దరు బంధువులు. వీరు ఇరువురు ఒంగోలులో సెంట్రింగ్ పనికి వెళ్లిన క్రమంలో అక్కడ ఒంగోలుకు చెందిన పిల్లి జనార్ధన్, నెల్లూరుకు చెందిన ఆవుల గోవిందుతో పరిచయం ఏర్పడింది. దీంతో నలుగురు కలిసి చిన్నచిన్న దొంగతనాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇదే క్రమంలో ఈ నెల 17న ఫైలాన్ కాలనీలో వృద్ధురాలి మెడలో పుస్తెలతాడు లాక్కెలినట్లు ఎస్సై తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి కోర్టుకు రిమాండ్‌కు పంపినట్లు ఎస్సై తెలిపారు.

పేకాటరాయుళ్ల అరెస్ట్, కేసు నమోదు

పెద్దవూర: మండలంలోని చలకుర్తి గ్రామంలో పేకాట స్థావరం పైదాడిచేసిన సంఘటన శనివారం జరిగింది. పోలీసుల వివరాల ప్రకారం.. గ్రామ చివరిలో ఉన్న ఇంట్లో రహస్యంగా పేకాటాడుతున్న స్తావరంపై దాడిచేసి ఏడుగురిని పట్టుకున్నట్లు ఎస్ఐ కె.శ్రీనివాస్ శనివారం తెలిపారు. వీరి దగ్గర నుంచి 4సెల్‌ఫోన్లు, 29వేల నగదును స్వాదీనంచేసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ విషయమైకేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు తెలిపారు.

ప్రభుత్వ వైద్యంపై నమ్మకం కలిగించాలి డీసీఎస్‌హెచ్‌వో

మిర్యాలగూడ అర్బన్: ప్రభుత్వ వైద్యంపై ప్రజల్లో నమ్మకం కలిగించే విధంగా ఏరియా ఆస్పత్రుల్లో వైద్యసేవలు మెరుగుపర్చాలని డీసీఎస్‌హెచ్‌వో నర్సింగరావు వైద్యులకు సూచించారు. శనివారం స్థానిక ఏరియా ఆస్పత్రిని ఆయన సందర్శించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రి వైద్యులు అందిస్తున్న సేవలను రోగుల ద్వారా తెలుసుకున్నారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న రోగులకు నాణ్యమైన భోజనం వడ్డించాలన్నారు. ఏరియా ఆస్పత్రిలోని ఆపరేషన్ థియేటర్‌లో లైట్లు సరిగ్గా పనిచేయడం లేదన్న సాకుతో డెలివరీలకు వచ్చే గర్భిణీలను వైద్యులు ఇతర ప్రాంతాలకు తరలిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. డెలవరీల విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ ఆస్పత్రిల్లో ప్రసవాల సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రసవాల నమోదు పెంచాలని సూచించారు.

వాడ వాడలా కొలువుదీరిన గణనాథులు



దేవరకొండని గణేష్‌నగర్‌లో జడ్పీచైర్మన్‌ బాలునాయక్ పూజలు

దేవరకొండ టౌన్: వినాయక చవితి పండుగను పురస్కరించుకొని దేవరకొండ పట్టణంలో శుక్రవారం రాత్రివరకు వివిధ వాడల్లో, కాలనీలలో గణనాథులు కొలువుదీరారు. చిరు జల్లులతో కూడిన వర్షం వస్తున్నప్పటికీ యువత కేరింతలు కొడుతూ గణనాథులను ప్రతిష్టించారు. జడ్పీచైర్మన్ నేనావత్ బాలునాయక్ పట్టణంలోని గణేష్‌నగర్‌లో వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. పట్టణంలో 70 విగ్రహాలను ఏర్పాటు చేశారు. ముందస్తుగానే దేవరకొండ డీఎస్పీ రవికుమార్, సీఐ రామకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీస్ బలగాలతో పట్టణంలో కవాతు నిర్వహించారు. నిబంధనల ప్రకారం వ్యవహరించాలని, అతిక్రమిస్తే చట్టరీత్యా చర్యలు చేపడుతామని పోలీసులు తెలిపారు.

చింతపల్లి: మండల కేంద్రంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయక చవితి వేడుకలను ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రతి ఇంట్లో విఘ్నేశ్వరుడిని ఏర్పాటు చేసుకొని ప్రతేక పూజలు చేశారు. మండల వ్యాప్తంగా 140 విఘ్నేశ్వరులను నెలకొల్పినట్లు ఎస్ఐ ఎం.నాగభూషణరావు తెలిపారు. మండల కేంద్రంలోని శ్రీరాజరాజేశ్వరస్వామి దేవాలయం, శ్రీ షిరీడీ సాయిబాబా దేవాలయాల్లో ఏర్పాటు చేసిన గణేషుల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు చేసుకున్నారు.

కొండమల్లేపల్లి: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతోపాటు, మండల పరిధిలో శనివారం వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేవారు. మండల కేంద్రం చౌరస్తాలోని శ్రీ సీతారామ చంద్రమౌళీశ్వర ఆలయంలో నెలకొల్పిన వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ శివరాంరెడ్డి, నాయిని జైపాల్‌రెడ్డి, కాంశెట్టి పాండరయ్య, సోమ కేశవులు, బావుండ్ల దుర్గయ్య, చిలువేరు భిక్షపతి, స్వామి సత్తయ్య, కోట్ల జగదీష్, గోపి, గుర్రం రాజు, వీరమళ్ళ శేఖర్, బొడిగె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు పాటించాలి

వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు నిబంధనలు పాటించాలని సీఐ శివరాంరెడ్డి అన్నారు. శనివారం ఉత్సవ కమిటీ నిర్వాహకులకు నిబంధనల పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలో 43 వినాయకులను, మండల పరిసరప్రాంతాల్లో 43 వినాయకుల విగ్రహాలను ఏర్పాటు చేశారని ఆయన తెలిపారు. నిర్వహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని, నిబంధలను ఉల్లంగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.



చింతపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



కొండమల్లేపల్లిలో...



దేవరకొండలో పోలీసుల కవాతు

సీపీఎస్ విధానం రద్దు చేసేంతవరకు ఉద్యమం

● యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కుర్షిద్‌మియా

చండూరు: కంట్రిబ్యూటరీ పింఛన్ విధానాన్ని రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని కొనసాగించేంత వరకు ఉద్యమాలు కొనసాగుతునే ఉంటాయని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కుర్షిద్‌మియా అన్నారు. శనివారం చండూరు హైస్కూల్ ఆవరణలో సెప్టెంబర్ 1న చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడిని పోస్టర్లను విడుదల చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. కలెక్టరేట్ ముందు చేపట్టే ధర్నాలో ప్రతి ఒక్కరూ నల్లబ్యాడ్జీలను ధరించి పెద్దఎత్తున హాజరై జయప్రదం చేయాల్సిందిగా ఆయన పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామలింగయ్య, మండల అధ్యక్ష, కార్యదర్శులు దోటి భిక్షపతి, ఐ.వెంకటేశ్వర్లు, నాగరాజు, సైదులు, అలివేలు తదితరులు పాల్గొన్నారు.

మునుగోడు: సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేయాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే కలెక్టరేట్ ధర్నాను విజయవంతం చేయాలని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి కోరారు. శనివారం ఆ ధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యాయ ఉద్యోగులందరూ తమ వంతు బాధ్యతగా ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం మండల అధ్యక్షుడు ఏర్పుల దుర్గయ్య, ప్రధాన కార్యదర్శి లింగయ్య, పి.సైదులు, జి.శ్రీను, ఆర్.ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



చండూరులో పోస్టర్‌ను విడుదల చేస్తున్న దృశ్యం

'చీరల పంపిణీ పకడ్బందీగా చేపట్టాలి'

నాంపల్లి: దసరా పండుగ సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని తహసీలార్ ఇ.హుస్సేన్ అన్నారు. బతుకమ్మ చీరల పంపిణీపై శనివారం మండలంలోని రేషన్‌డీలర్లు, వీఆర్‌వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18ఏళ్లు నిండి ఆహార భద్రత కలిగిన వారందరికీ చీరలు పంపిణీ చేయాలన్నారు. మండలంలో 11,932 ఆహార భద్రత కార్డులుండగా వీటిలో 18 ఏళ్లు నిండిన మహిళలు 12,968 మంది ఉన్నారని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి 18 వరకు లబ్ధిదారులందరికీ చీరల పంపిణీ పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. రేషన్ డీలర్లు గ్రామాల్లో వీఆర్‌వో, పంచాయతీ కార్యదర్శి, మహిళా సంఘాల సహాయం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం నుంచి సరఫరా కానున్న చీరలను భద్రపరిచేందుకు సురక్షితమైన భవనాలను ఎంపిక చేసుకోవాలన్నారు. సమావేశంలో పౌరసరఫరాల డీటీ ఆంజనేయులు, ఆర్ఐ శ్యాం నా యక్, ఎస్‌ఏ దీపక్, వీఆర్‌వోలు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి: తహసీల్దార్



విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

మునుగోడు: విద్యార్థులు విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించేందుకు కృషి చేయాలని తహసీల్దార్ హెచ్.ప్రమీల, ఎస్ఐ ఎ. రాములు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని శ్రీ సిద్దార్థ డిగ్రీ కళాశాలలో మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన స్వాగతోత్సవ కార్యక్రమంలో పాల్గొని వారు మాట్లాడారు. విద్యార్థులు ప్రాథమిక దశ నుంచే లక్ష్యాన్ని ఏర్పరుచుకోని కృషి, పట్టుదలతో తమ లక్ష్యాన్ని సాధించుకోవాల న్నారు. చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ కడారి కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ గుత్తి లింగస్వామి, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, కొండే శ్రీశైలం, లెక్చరర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారం అందించాలి'

మర్రిగూడ: శివన్నగూడ రిజర్వాయర్ భూ నిర్వాసితు లకు నష్టపరిహారం అందించిన తరువాతే పనులు చేప ట్టాలని టీడీపీ రాష్ట్ర నాయకులు కంచర్ల కృష్ణారెడ్డి అన్నా రు. శనివారం మండలంలోని భీమనపల్లి గ్రామంలో విలేక రులతో మాట్లాడుతూ రిజర్వాయర్ నిర్మాణానికి టీడీపీ వ్యతిరేకంకాదని, ముంపునకు గురవుతున్న భూ నిర్వాసి తులకు పునరావాసం, ఎకరాకు రూ. 15 లక్షల నష్టపరిహా రం అందించి పనులు పూర్తి చేయాలని కోరారు. సమా వేశంలో దోమల వెంకటయ్య, ఎండీ. షర్బుద్దిన్, కృష్ణ, గ్యార నర్సింహ, మహేష్, పక్రుద్ధిన్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరి మృతి

చింతపల్లి: చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందాడు. ఎస్ఐ ఎం. నాగభూషణ్‌రావు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని చాకలిశేరిపల్లి గ్రామానికి చెందిన బూడిద శంకర్‌యాదవ్‌కు (25) కిడ్నీ వ్యాధితోపాటు ఇతర వ్యాధులు కూడా ఉన్నాయి. ఆరు నెలలుగా తీవ్ర ఇబ్బందులు పడుతున్న శంకర్ మనస్థాపానికి గురై ఈనెల 20న పురుగుల మందు తాగి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉన్న శంకర్‌ను ఉస్మానియా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి మృతి చెందాడు. మృతుడి తండ్రి అంజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పాముకాటుతో రైతు మృతి

చందంపేట: పాము కాటుతో రైతు మృతి చెందిన సంఘటన శనివారం చందంపేట మండల కేంద్రంలో చోటు చేసుకుంది. వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన కడారి పాండరయ్య (54) శనివారం ఉదయం వ్యవసాయ పొలం వద్దకు వెళ్లాడు. వ్యవసాయ పనుల్లో నిమగ్నమై ఉండగా పాముకాటుకు గురయ్యాడు. ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు చెబుతుండగానే నురుగలు కక్కుతూ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య పార్వతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పంచనామ నిర్వహించినట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు.

కారు పల్టీ: ఐదుగురికి గాయాలు

చింతపల్లి: హైదరాబాద్ - నాగార్జునసాగర్ రాష్ట్ర రహదారిపై కారు పల్టీ కొట్టడంతో ఐదుగురుకు తీవ్రగాయాలయ్యాయి. ఈ సంఘటన చింతపల్లి మండలంలో శనివారం జరిగింది. హైదరాబాద్ సైనిక్‌పురికి చెందిన ఇంజనీరింగ్ స్నేహితులు యాదవేందర్‌సింగ్, ఆకు వెంకటేష్, వై.దిశా శ్రావణి, కాసింబీ, ఎండీ. శాహిద్‌లు మారుతి కారులో హైదరాబాద్ నుంచి నాగార్జునసాగర్‌కు బయలుదేరారు. మండలంలోని వింజమూరు గ్రామపంచాయతీ పరిధిలోగల దేవుల తండా సమీపంలో కారు అదుపుతప్పి పల్టీ కొట్టింది. దీంతో కారులో ఉన్న ఐదుగురుకు గాయాలయ్యాయి. సమాచారం అందిన వెంటనే ఎస్ఐ నాగభూషణ్‌రావు సంఘటన స్థలానికి చేరుకొని గాయాలైన ఐదుగురును హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు.

33 మంది బైండోవర్

చింతపల్లి: మండలంలోని వింజమూరు, వర్కాల, చింతపల్లి గ్రామాలకు చెందిన 10 మంది బెల్టు షాపుల యాజమానులను తహసీల్దార్ ఎం.దేవదాస్ ఎదుట శనివారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ఎం.నాగభూషణ్‌రావు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాలమేరకు పది మందిని బైండోవర్ చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి: అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్న 10 మందిని శనివారం తహసీల్దార్ నాగరాజు ఎదుట బైండోవర్ చేశారు. వినాయక చవితి సందర్భంగా ముందస్తుగా పీఏపల్లి, అంగడిపేట స్టేజీ వద్ద అక్రమంగా బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారిని బైండోవర్ చేశామని గుడిపల్లి ఎస్ఐ రాఘవేందర్‌రెడ్డి తెలిపారు.

నేరేడుగొమ్ము: బెల్టుషాపులు నిర్వహిస్తున్న 13 మందిని తహసీల్దార్ శంకర్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్ఐ సతీష్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంతోపాటు పరిసర గ్రామాల్లో బెల్టుషాపులు నిర్వహిస్తున్న 13 మందిని అరెస్ట్ తెలిపారు.

విద్యుదాఘాతంతో గేదె మృతి



మృతి చెందిన గేదె

మర్రిగూడ: ప్రమాదవశాత్తు విద్యుదాఘాతంతో గేదె మృతి చెందిన సంఘటన మండలంలో శనివారం చోటు చేసుకుంది. వట్టి పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆశాపురి కాలనీకి చెందిన మారేగోని నర్సింహ రైతు గేదె వాయిలవంపులో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతంతో గేదె మృతి చెందినట్లు బాధితుడు తెలిపాడు. గేదె విలువ రూ. 70 వేలు ఉంటుందని బాధితుడు వాపోయాడు.

కొలువుదీరిన బొజ్జ గణపయ్య

- వాడవాడలా వెలిసిన విగ్రహాలు
- ప్రముఖుల ప్రత్యేక పూజలు
- పట్టణంలో నెలకొన్న ఆధ్యాత్మిక సందడి


వివేకానంద కాలనీలో పూజలు చేస్తున్న కోమటిరెడ్డి

నల్లగొండ కల్చరల్: వినాయక చవితి పర్వదినం వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. పట్టణంలోని వాడ వాడనా, వీధివీధినా ప్రత్యేకంగా ఏర్పాటు చే సిన వినాయక మండపాల్లో బొజ్జ గణపయ్యలను ప్రతిష్ఠించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ఎక్కడ చూసినా వినాయకుల వేడుకల సందడి నెలకొంది. భక్తి పాటలతో పూజారుల మంత్రోచ్ఛారణలతో పట్టణం మార్మోగింది. రాత్రివేళ వినాయక మండపాలు విద్యుత్ దీపాలతో, అ లంకరణలతో దేదీప్యమానంగా వెలిగాయి. మండపాల వద్ద భక్తులు పూజలు, భజనలు, భక్తిపాటలతో పరవశించిపోయారు. జై గణే షా.. జైజై గణేషా.. అంటూ భక్తి పారవశ్యంతో గణేషుడిని ప్రార్థించారు. కలెక్టర్ డాక్టర్ గౌరవ్‌ఉప్పల్, ఎస్పీ ప్రకాష్‌రెడ్డి, ఉత్సవ సమితి అధ్యక్షుడు బండారు ప్రసాద్ పంచముఖ హనుమాన్ దేవాలయంలోని మట్టి వినాయకుడికి తొలిపూజలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను నిర్వహించారు. నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వివేకానందనగర్‌లోని సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో ఏర్పా టు చేసిన మండపంలో గణేషుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధికారులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు కాలనీలు, అపార్ట్‌మెంట్లు తదితర ప్రాం తాల్లో నెలకొల్పిన విగ్రహాల వద్ద పూజలు నిర్వహించారు. వినాయక చవితి పండుగ కావటంతో పూజకు సంబంధించిన పూలు, ఇతర సామగ్రిని విక్రయించారు. మరోపక్క జల్లులు పడుతున్నా వినాయకుడి పూజలు మాత్రం నిర్విరామంగా జరిగాయి.

వివేకానందనగర్‌లో..

వివేకానందనగర్‌లోని సీతారామచంద్రస్వా మి దేవాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రత్యేకంగా హాజరై పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను శాంతియుతంగా నిర్వహిం చుకోవాలని 20ఏళ్ల నుంచి ఈ ఉత్సవాలు పట్టణంలో ప్రశాంతంగా జరుగుతున్నాయని అన్నా రు. అన్నివర్గాల ప్రజలు గణపతి



కృపతో సుఖ శాంతులతో జీవనం సాగించాలని కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటాచారి, నాయకులు బొడ్డుపల్లి శ్రీనివాస్, కౌన్సిలర్లు బొజ్జ నాగరాజు, ఊట్కూరి వెంకట్‌రెడ్డి, శ్రీకాంత్, జితేందర్, వెంకన్న పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని బీజేపీ జిల్లా కార్యాలయంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘ నంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు నూకల నరసింహారెడ్డి, ప్ర ధాన కార్యదర్శి పోతెపాక సాంబయ్య, బండా రు ప్రసాద్, రాజశేఖర్‌రెడ్డి, రావుల


బీజేపీ కార్యాలయంలో పూజలు చేస్తున్న నాయకులు

శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ నారాయణరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రవిశంకర్ పాల్గొన్నారు.

పద్మజ్యోతి కాంప్లెక్స్‌లో..

వినాయక చవితి సందర్భంగా పట్టణంలోని పద్మజ్యోతి కాంప్లెక్స్‌లో గల వినాయకుడి దేవాలయంలో పూజలు నిర్వహించి నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. కాంప్లెక్స్ ఛైర్మన్ మిర్యాల యాదగిరి దంపతులు, సభ్యులు రాపోలు సుదర్శన్, మిర్యాల రంగయ్య, చెరుపల్లి కృష్ణయ్య, స్వామి నారాయణ ప్రకాష్, ఏలె రామలింగం, వ్యాపారస్థులు పాల్గొన్నారు.

విద్యానగర్ పార్కులో..

విద్యానగర్‌పార్కులో ప్రతిష్ఠించిన మట్టి వినాయకుడి పూజా కార్యక్రమాలను పంతులు శ్రీనివాస్, ఉదయ్‌కుమార్, వీరారెడ్డి, చెన్నకేశవరెడ్డి, బాలరాజు, ఉజ్వల్, సాయి పాల్గొన్నారు. అదే విధంగా యాట కన్నారెడ్డి కాలనీలోని వినాయక విగ్రహం వద్ద జరిగిన పూజల్లో న వీన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, విజయేందర్, నాగబోతు వెంకన్న పాల్గొన్నారు.

డ్వాబ్‌లో జిల్లా న్యాయమూర్తి పూజలు

నల్లగొండ విద్య: జిల్లా కేంద్రంలోని గొల్లగూడలో ఉన్న అంధుల పాఠశాలలో ప్రతిష్టించిన గణేష్ విగ్రహం వద్ద జిల్లా న్యాయమూర్తి తిరుమల్‌రావు శనివారం ప్రత్యేక పూజలు ని ర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వినాయకుని ఉత్సవాల సందర్భంగా అంధ విద్యార్థులతో గడపడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి పొనుగోటి చొక్కారావు, ఏవో చంద్రశేఖర్, రామారావు, సతీష్ పాల్గొన్నారు.

తిప్పర్తి: మండలంలో వినాయక చవితి ఉ త్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. మం డలవ్యాప్తంగా వంద విగ్రహాలకు పైగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా వినాయక విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆయా కార్యక్రమాల్లో జడ్పీటీసీ తండు సైదులుగౌడ్, గుండా సత్యనారాయణ, గుండా లక్ష్మయ్య, నాగరాజు, సిరసవాడ ధర్మేందర్, సతీష్, మహేశ్ పాల్గొన్నారు.


రామగిరిలో పూజలు చేస్తున్న భక్తులు

కనగల్: మండలంలోని వివిధ గ్రామాల్లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపాల్లో గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. రంగురంగుల విద్యుత్ దీపాలతో మండపాలను అలంకరించారు. వివిధ పార్టీల నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు ఆ యా గ్రామాల్లో మండపాలను సందర్శించారు. బుడుమర్లపల్లిలో టీఆర్ఎస్ నేత భాస్కర్‌రెడ్డి, కనగల్‌లో సర్పంచ్ గోపాల్, ఎంపీటీసీ సునీతాకృష్ణయ్య గణేషునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


విద్యానగర్‌లో మట్టి విగ్రహానికి పూజలు చేస్తున్న భక్తులు


యాటకన్నారెడ్డి కాలనీలో....


అంధుల పాఠశాలలో విగ్రహానికి హారతిస్తున్న జడ్జి తిరుమల్‌రావు


శ్రీరాంనగర్ కాలనీలో పూజలు చేస్తున్న భక్తులు

కార్మికుల సంక్షేమం కోసం కృషి

- 1104 రీజనల్ సెక్రటరీ ఎన్.వెంకటయ్య

నల్లగొండ టౌన్: విద్యుత్‌శాఖలో పని చేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం ఎల్లవేళలా కృషి చేసిన ఏకైక సంఘం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ యూనియన్ 1104 అని ఆ యూనియన్ రీజనల్ సెక్రటరీ ఎన్.వెంకటయ్య, గౌరవ సలహాదారుడు మేరెడ్డి రాంరెడ్డి అన్నారు. శనివారం 1104 యూనియన్ నాయకులు సర్కిల్ కార్యాలయంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తున్న యూనియన్‌కే కార్మికుల మద్దతు ఉంటుందన్నారు. గతంలో జరిగిన ఎన్నికల్లో కూడా 1104 యూనియన్ రాష్ట్రంలోని అతిపెద్ద యూనియన్‌గా అవతరించిందని పేర్కొన్నారు. సుదీర్ఘ విరామం అనంతరం జరుగుతున్న ఈ ఎన్నికల్లో కార్మికులంతా ఏకతాటిగా ఉండి యూనియన్‌ను బలపర్చాలని అన్నారు. కార్యక్రమంలో మాజీ సెక్రటరీ ఎండి సలీం, డివిజన్ సెక్రటరీ టి.శ్రీనివాస్, నరసింహారెడ్డి, బాలు, రవిచక్రవర్తి, పి.వినాయక్, యాదగిరి, అరుణ, సైదమ్మ పాల్గొన్నారు.


ప్రచారం చేస్తున్న నాయకులు

టీఆర్‌వీకేఎస్‌ను గెలిపించాలి

- కంపెనీ సెక్రటరీ పి.కరెంట్ రావు

నల్లగొండటౌన్: త్వరలో జరగనున్న విద్యుత్ సంస్థలో జరగనున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం (టీఆర్‌వీకేఎస్)ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆ సంఘం కంపెనీ సెక్రటరీ పి.కరెంట్‌రావు పిలుపునిచ్చారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా టీఆర్‌వీకేఎస్ ఆధ్వర్యంలో శనివారం సర్కిల్ కార్యాలయంతో పాటు ఈఆర్‌వో, స్టోర్స్‌లలో ప్రచారం నిర్వహించి టీఆర్‌వీకేఎస్‌ను గుర్తింపు సంఘంగా ఎన్నుకోవాలని కోరారు. అనంతరం సర్కిల్ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రచారసభలో ఆయన మాట్లాడారు. ప్రత్యే రాష్ట్రం ఏర్పడ్డాక ఎంతోకాలంగా వివక్షతకు గురైన తెలంగాణ ప్రాంత విద్యుత్ రంగానికి గుర్తింపు తీసుకురావడం జరిగిందన్నారు. ముఖ్యంగా కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తూ వారి బాగోగుల కోసం అహర్నిశలు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా కార్యదర్శి విష్ణువర్ధన్‌రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్‌వీ రావు, డివిజన్ అధ్యక్షుడు జంజరాల వెంకన్న, కార్యదర్శి రాములు, నర్సింగ్‌రావు, గిరి పాల్గొన్నారు.


నాయకుల ర్యాలీ

విద్యార్థులు కష్టపడి చదవాలి

కనగల్: విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఎంపీడీవో భాస్కర్‌గౌడ్ కోరారు. శనివారం స్థానిక మోడల్‌స్కూల్‌లో ఇంటర్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన ఆహ్వాన సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని నిర్దేశించుకొని వాటి సాధనకు కృషి చేయాలన్నారు. 2015-16 ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రతిభ కనబర్చిన విద్యార్థినులు హేమ, కరుణశ్రీ, అఖిలకు రూ.15 వందల చొప్పున నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణయ్య, ప్రిన్సిపాల్ మమత, ఉపాధ్యాయులు రాజు, లావణ్య పాల్గొన్నారు.

ధర్నా పోస్టర్ ఆవిష్కరణ

కనగల్: కేజీబీవీ టీచరు, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 28వ తేదీన కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నా పోస్టర్‌ను శనివారం టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది కనగల్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పగిళ్ల సైదులు, నామ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ 10వ పీఆర్సీ ఆధారంగా కేజీబీవీలో పని చేస్తున్న ఎస్‌వోలకు, ఉపాధ్యాయులకు సిబ్బందికి వేతనాలు పెంచాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు అధిక సంఖ్యలో సిబ్బంది, టీచర్లు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ నాయకులు సాజిదాలీ, నర్సిరెడ్డి, వెంకన్న, శంబయ్య, ఉపేందర్, మధు, టీచర్లు పాల్గొన్నారు.